## మేడారంకు కేంద్రం నిధుల కేటాయింపు



హైదరాబాద్,ఫిబ్రవరి 17 : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన ఆదివాసీ జాతరైన మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటయించింది. మేడారం జాతర నిర్వహణకు కేంద్రం రూ.3 కోట్లు ప్రకటించింది. కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి శుక్రవారం మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మేడారంజాతరకు కేంద్ర ప్రభుత్వం రూ. 3 కోట్ల నిధులు కేటాయించిందని ఆయన తెలిపారు. కాగా, వనదేవతలు సమ్మక్క, సారలమ్మల మేడారం జాతర నిర్వహ ణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.75 కోట్ల నిధులు కేటాయించింది. జాతర నిర్వహణను చూసే వివిధ శాఖలకు ఈ ప్రత్యేక నిధులు కేటా యిస్తూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కాగా, ప్రభుత్వం మేడారం జాతర నిర్వహణకు ఏర్పాట్లన్నీ చేసింది. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. వివిధ కారణాల వల్ల జాతరకు వెళ్లలేని భక్తులు సైతం వనదేవతలకు మొక్కులు తీర్చకునేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ అవకాశం కల్పించింది. ఆన్ లైన్ ద్వారా సమ్మక్క, సారలమ్మలకు మొక్కు చెల్లించుకునే వెసులు బాటు కల్పించింది. ఇక, 21 నుండి 24 వరకు మేడారం జాతర జరగనున్న విషయం తెలిసిందే. మేడారం జాతరకు ఇప్పటికే ములుగు సర్వం సిద్ధం కాగా.. జాతర ప్రారంభం కాకముందే వనదేవతలకు భక్తులు పెద్ద ఎత్తున మొక్కులు చెల్లించుకుంటున్నారు.

## ముంబైలో భారీ అగ్నిప్రమాదం
## బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు
### 9 మంది మృతి, మరో ఇద్దరికి గాయాలు

ముంబై,ఫిబ్రవరి17 : మహారాష్ట్రలోని నవీ ముంబైలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రెండు ఫ్యాక్టరీల్లో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతున్నాయి. ఒక్కసారిగా విస్ఫోటనం జరిగినట్లుగా తెలుస్తోంది. మంటలు ఎగిసిపడడంతో పొగలు కమ్ముకుంటున్నాయి. నవీ ముంబైలోని పావ్నే ఎంఐడీసీకి చెందిన గామి ఇండస్ట్రియల్ పార్క్ వెనుక ఉన్న రెండు కంపెనీల్లో మంటలు చెలరేగాయి. స్థానికులు అగ్నిప్రమాక దళానికి ఫోన్ చేసి తెలియజేయడంతో ఫైరింజన్లు సంఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో ఎవరైనా గాయపడ్డారా? లేదా? అన్న విషయం ఇంకా తెలియలేదు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. అలాగే పూణె నగరంలోని గేట్ నంబర్ 10 సమీపంలోని మార్కెట్ యార్డ్‌లోని ఒక దుకాణంలో మంటలు చెలరేగాయి. నాలుగు అగ్నిమాపక యంత్రాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. మంటలను అదుపు చేస్తున్నారు.

## మధ్యప్రదేశ్‌లో గర్భిణిపై గ్యాంగ్ రేప్
### అత్యాచారం చేసి చంపేందుకు నిప్పటించిన క్రూరులు



మొరెనా,ఫిబ్రవరి17 : మధ్యప్రదేశ్ రాష్ట్రంలో దారుణం చోటు చేసుకుంది. గర్భిణి అని చూడకుండా ముగ్గురు వ్యక్తులు రాక్షసుల్లా ప్రవర్తించారు. మొరెనా జిల్లాలో 34 ఏళ్ల గర్భిణిపై క్రూరంగా అత్యాచారం చేసి, చంపేందుకు నిప్పటించారు. ప్రస్తుతం బాధితురాలు ఆస్పత్రిల్లో ప్రాణాల కోసం పోరాడుతోందని పోలీసులు శనివారం తెలిపారు. 80 శాతం గాయాలైన మహిళ గ్వాలి యర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.అంబాహ్ పట్టణానికి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న చాంద్ కా పురా గ్రామంలో శుక్రవారం ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. భర్త అత్యాచారం ఆరోపణలపై మరో మహిళతో రాజీ కుదుర్చుకునేందుకు బాధితురాలు గ్రామానికి వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అయితే, మహిళ ఇంట్లో ఉన్న ముగ్గురు వ్యక్తులు బాధితురాలిపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత ముగ్గురు వ్యక్తులతో పాటు, ఆ మహిళ బాధితురాలిపై పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు అధికా రులు వెల్లడించారు. మొదట ఆమెపై సామూహిక అత్యాచారం జరిపిన తర్వాత, నలుగురు కూడా ఆమెను చంపేందుకు చూశారు. అత్యాచారం ఆరోపణలతో బాధితురాలి భర్త ఇటీవల జైలు నుంచి బయటకు వచ్చారు. ఎవరైనా అతనిపై ఆరోపణలు చేశారో, ఆ మహిళతో సయో ధ్య కోసం బాధిత మహిళ ప్రయత్నించిన నేపథ్యంలో ఈ ఘటన చోటు చేసుకుంది. బాధితు రాలు మేజిస్ట్రేట్ వద్ద తన వాంగ్మూలాన్ని నమోదు చేయగా, పోలీసులు ఆమె స్టేట్‌మెంట్‌ను ఇంకా నమోదు చేయలేదని, దర్యాప్తు జరుగుతోందని బాధితురాలి భర్త చెప్పాడు.

## భారత్‌కు చమురు తెస్తున్న నౌకపై మిసైల్ దాడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17 : ఎర్రసముద్రంలో హౌతీల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఇండియాకు చమురు తీసుకొస్తున్న నౌకపై క్షిపణి దాడి చేశారు. యెమెన్ భూభాగం నుంచే ఎంటీ పొల్యూక్స్ ఆయిల్ ట్యాంకర్‌పై మిసైల్ దాడి జరిగిందని యునైటెడ్ కింగ్డమ్ మ్యారీటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ఏ జెన్సీ తెలిపింది. ఆ సమయంలో చమురు నౌక యెమెన్ తీరానికి 72 నాటికల్ మైళ్ల(133 కిలోమీటర్ల) దూరంలో ఉంది. ఈ దాడిలో నౌక స్వల్పంగా ధ్వంసమైంది. సిబ్బంది సురక్షితంగా ఉన్నారు. దాడి జరిగిన ప్రాంతం నుంచి 3 నాటికల్ మైళ్ల దూరంలోనే ఉన్న మరో నౌకను మార్గం మళ్లించారు. ఈ నెల 28 నాటికి చమురు నౌక భారతదేశ తీరంలోని పరదీప్‌కు చేరాల్సి ఉంది. రోజుకు 3 లక్షల బారెళ్ల చమురును శుద్ధి చేయగల ఇండియన్ ఆయిల్ కంపెనీ రిఫైనరీ పరదీప్‌లో ఉంది.

## మేడారం జాతరకు ప్రత్యేక రైళ్లు
### దక్షిణ మధ్య రైల్వే కెలక ప్రకటన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17 : మేడారం వెళ్లే భక్తులకు రైల్వేశాఖ గుడ్ న్యూస్ చెప్పింది. భక్తుల కోసం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈనెల 21న మహాజతర జరుగనున్న నేపథ్యంలో ప్రత్యేక జన సాధారణ రైళ్లు నడపనున్నట్లు సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. సికింద్రాబాద్ నుంచి వరంగల్ వరకు ఐదు రోజుల పాటు, అలాగే నిజామాబాద్ నుంచి వయా సికింద్రాబాద్, వరంగల్ మధ్య 4 రోజుల పాటు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటుగా కాగజ్ నగర్ నుంచి వరంగల్ వరకు మరో ప్రత్యేక రైలు అందుబాటులో ఉందన్నారు. రైల్వే స్టేషన్ నుంచి నేరుగా మేడారానికి ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడుపుతున్నందున భక్తులకు ప్రయాణం సుగమం అవుతుందని.. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని క్షేమంగా దర్శనం చేసుకుని ఇళ్లకు తిరిగి వెళ్లాలని రైల్వే అధికారులు కోరారు.'నరేంద్రమోడీ ప్రభుత్వం, గిరిజన సంస్కృతి, సంప్రదాయాల విషయంలో, గిరిజన సమాజం సంక్షేమం విషయంలో చిత్తశుద్ధితో పనిచేస్తోంది. అందులో భాగంగానే.. సమ్మక్క-సారక్క జాతరకు ప్రత్యేక రైళ్లు వేయడంతోపాటుగా జాతర ఏర్పాట్లకోసం రూ.3కోట్లను కేటాయించింది' అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## ఢిల్లీలో రైలు ప్రమాదం.. గూడ్స్ రైలు 10 బోగీలు బోల్తా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17 :ఢిల్లీలోని రెసిడెన్షియల్ కాలనీ దగ్గర రైలు ప్రమాదం జరిగింది. ఓ గూడ్స్ రైలు పట్టాలు తప్పి బోల్తా పడింది. దీంతో 10 వ్యాగన్లు బోల్తా పడ్డాయి. ఈ ఘటనతో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. పెద్ద శబ్దం రావడంతో స్థానికులు ఏం జరిగిందోనని భయాందోళన చెందారు. మరోవైపు మరో ట్రాక్‌లో ప్రయాణికులతో ఉన్న రైలు ఆగి ఉంది. అటు వైపు బోల్తా పడకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఢిల్లీలోని సరాయ్ రోహిల్లా టెర్మినల్ రైల్వే స్టేషన్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న అధికారులు, రైల్వే పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని పరిశీలిస్తున్నారు. గూడ్స్ రైలుకు చెందిన కనీసం 10 వ్యాగన్లు పట్టాలు తప్పినట్లు పోలీసులు తెలిపారు. జకీరా ఫ్లై ఓవర్ సమీపంలో ఉదయం 11:50 గంటల ప్రాంతంలో పటేల్ నగర్-దయాబస్తీ సెక్షన్‌లో ఈ ఘటన జరిగిందని వెల్లడించారు. ట్రాక్ లోపం వల్లే ఈ ఘటన జరిగినట్లు ప్రాథమిక అంచనా వేస్తున్నారు.

# ఎలక్టోరల్ బాండ్ల రద్దు సరే..తరువాత ఏమిటి?

హైదరాబాద్, ఫిబ్రవరి 17 : ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, వాటి జారీని తక్షణం నిలిపివేయాలని బ్యాంకులను ఆదేశిస్తూ దేశ సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే తీర్పు. గత పాతికేళ్లలో సుప్రీం కోర్టు ఇంత సంచలనాత్మక , న్యాయమూర్తులు ఏకగ్రీవంగ ఇచ్చన తీర్పు బహుశా ఇదే కావచ్చు. ఎన్నికల ముందు వచ్చిన ఈ తీర్పు కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి, భారతీయ జనతాపార్టీని తీవ్ర నిరాశపరిచేది అని చెప్పవచ్చు. అయితే కోర్టులు తీర్పులు ఇచ్చినంత మాత్రాన ప్రభుత్వాలు తాము చేసేది చేయకుండా ఉంటాయా? అదే ఇప్పుడు భారత రాజకీయాలలో ఆసక్తిని రేపుతోంది. మరోవైపు, సుప్రీంకోర్టు తీర్పును వచ్చే ఎన్నికలకు విపక్షాలు ప్రధాన అస్త్రంగా వాడుకునే అవకాశం ఉంది. అయితే అధికార బీజేపీ ప్రభావితం చేస్తున్న జాతీయ మీడియా సుప్రీం తీర్పుకు పెద్దగా ప్రచారం కల్పించటం లేదు. ఇది సహజం. అయితే దీనిని ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు ప్రతిపక్షాలు సోషల్ మీడియాను ఇతర మార్గలను అన్వేషించవచ్చు. ఇక తిరిగి సుప్రీం కోర్టు తీర్పు విషయానికొస్తే.. కార్పొరేట్లకు దోచిపెట్టి అందుకు ప్రతిఫలంగా వారి నుంచి భారీగా నిధులు సమకూర్చుకొని రాజకీయాలను శాసించాలనుకున్న బిజెపికి ఈ తీర్పుతో కొంతైనా అడ్డుకట్ట పడుతుంది. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, నిష్కళంక, పారదర్శక రాజకీయాలు కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ తీర్పును స్వాగతిస్తు న్నారు. పాలక పార్టీ, కార్పొరేట్ల నడుమ 'నీకిది నాకిది' తరహా లో క్విడ్‌ప్రోకోకు ఎలక్టోరల్ బాండ్ల స్కీం దారి తీస్తుందన్నవారి ఆందోళనలను, వాదనలను సుప్రీం సమర్ధించింది. రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్లు చెల్లుబాటు కావని స్పష్టం చేసింది. ఎటువంటి వివరాలూ తెలియని ఎన్నికల బాండ్లను స్వీకరించడమంటే సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘించడమేనంది. నల్లధనాన్ని అరికట్టేందుకు, పారదర్శకత కోసం ఈ స్కీం తెచ్చామన్న బిజెపి ప్రభుత్వ కుతర్కాన్ని తోసిపారేసింది. రాజకీయ పార్టీలకు రహస్యంగా అపరిమిత విరాళాలకు అనుమతిస్తూ కంపెనీల చట్టంలో చేసిన సవరణ ఏకపక్షమనీ తప్పుబట్టింది. బాండ్ల ద్వా రా సేకరించే విరాళాల వివరాలను బహిర్గతం చేయాల్సిందేనని సుప్రీం నొక్కి వక్కాణించింది. ఇప్పటి వరకు జారీ చేసిన బాండ్ల వివరాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మార్చి 6 లోగా కేంద్ర ఎన్నికల సంఘానికి




సమర్పించాలని, ఆ వివరా లను 13 లోగా వెబ్‌సైట్‌లో ఇ.సి ప్రచురించాలని న్యాయస్థానం ఆదేశించింది.ఆర్‌టిఐ, ఐ.టి చట్టాలకు విరుద్ధంగా, కంపెనీల చట్టంలో ఏకపక్ష సవరణలతో ఎన్నికల బాండ్ల పథకాన్ని మోడీ సర్కారు ఎందుకు తీసుకొచ్చిందో ఈ కాలంలో బిజెపి జేబులోకి చేరిన అజ్ఞాత కార్పొరేట్ల విరాళాల వరదే చెబుతుంది. 2018 జనవరి నుంచి స్కీంను అమల్లోకి తెచ్చారు. ఎన్నికల బాండ్ అంటే ఒక విధంగా ప్రాంసరీ నోటు వంటిది. నిర్దిష్ట సమయా ల్లో వాటిని బ్యాంకులు జారీ చేస్తాయి. బాండ్లను వ్యక్తులు, కంపెనీలు కొనుగోలు చేసి తమకు నచ్చిన రాజకీయపార్టీలకు విరాళంగా అందిస్తాయి. వాటి ఓని పార్టీలు నగదుగా మార్చుకొని ఎన్నికలకు, పార్టీ కార్య కలాపాలకు ఉపయోగపెట్టుకుంటాయి. అయితే ఎవరు విరాళాలిచ్చారో బహిర్గతపర్చనవసరం లేదు. 2017-18 నుంచి 2022-23 వరకు దాదాపు 30 తడవల్లో 28 వేల బాండ్లను ఎస్‌బిఐ జారీ చేసింది. వాటి విలువ రూ.16,500 కోట్లకు పైమాటే. వాటిలో రూ.6,500 కోట్లు బిజెపి గల్లాపెటటెలో పడ్డాయి. 2018-19, 2019-20 లలో 70-80 శాతం విరాళాలు బిజెపి ఖాతాకు చేరాయంటే, కార్పొ రేట్లకు ఆ పార్టీకి మధ్య పెనవేసుకున్న మైత్రి బంధం తీవ్రత అవగతమవుతుంది. ఎల క్టోరల్ బాండ్లు రాజకీయ అవినీతిని చట్టబద్ధం చేసేందుకేనని పర్యవసానాలబట్టి తెలుస్తోంది. ఎన్నికల నిధి సేకరణలో పెద్ద ఎత్తున గోప్యతతో కూడిన, పారదర్శకత లేని పద్ధతులకు బిజెపి ప్రభుత్వం తెరతీసిందని స్కీం వచ్చినప్పుడే సిపిఎం, పలు ప్రతిపక్ష పార్టీలు, ఎ.డి.ఆర్ వంటి సంస్థలు నిరసించాయి. సుప్రీం కోర్టులో సవాల్ చేశా యి. 2024 సార్వత్రిక ఎన్నికల ముంగిట బాండ్ల జారీ ప్రారం భానికి లోపే విచారణ పూర్తి చేయాలని విన్నవించిన మీదట కోర్టు గతేడాది అక్టోబర్‌లో విచారణ ముగించి తీర్పు రిజర్వ్ చేసింది. గురువారం తీర్పు వెలువరించింది. కార్పొరేట్లు అంది ంచిన రాజకీయ నిధులకు బదులుగా రాయితీలు కట్టబెట్టడం మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం. ఇది ఆశ్రిత పెట్టుబడి దారీ లక్షణం. తొమ్మిదిన్నరేళ్లలో కార్పొరేట్లు బ్యాంకుల్లో తీసుకున్న రూ.14 లక్షల కోట్ల రుణాలను మోడీ సర్కారు రద్దు చేసింది. కార్పొరేట్ పన్నులో రూ.లక్షల కోట్ల సబ్సిడీలిచ్చింది. సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా అప్పగించింది. స్వేచ్ఛాయుతమైన న్యాయబద్ధమైన ఎన్నికలకు హామీ కల్పించే విధంగా అభ్యర్థులందరూ సమాన స్థాయిలో పోటీ పడాలనే సూత్రాన్ని ఈ విధంగా లభించిన ధనబలంతో బిజెపి వమ్ము చేస్తోంది. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఎన్నికల సంస్కరణలు అవశ్యమన్న డిమాండ్ బలంగా ముందుకొస్తోంది.

## కాంగ్రెస్‌కి గుడ్‌బై చెప్పనున్న మరో ఇద్దరు కీలక నేతలు !

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17 : సార్వత్రిక ఎన్నికలకు ముందు కాంగ్రెస్ సీనియర్ నేతలు వరుసగా పార్టీని వీడుతుండటం ఆ పార్టీకి తలనొ ప్పిగా మారింది. తాజాగా మరో ఇద్దరు కీలక నేతలు కాంగ్రెస్ కి గుడ్‌బై చెప్పేందుకు సిద్ధమైనట్లు సమాచారం. మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్‌నాథ్ కుమారుడు, ఎంపీ నకుల్ నాథ్ తన అన్ని సోషల్ మీడియా ఖాతాల బయోల్లో 'కాంగ్రెస్' అనే పదాన్ని తొలగించడం వైరల్ అవుతుంది. అటు కమల్‌నాథ్ ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. నకుల్ తన తండ్రితో కలిసి త్వరలోనే బీజేపీల చేరనున్నట్లు గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో ఆయన బయో నుంచి 'కాంగ్రెస్'ను తీసివేయడం.. పార్టీ మార్పు ఊహాగానాలకు మరింత బలం చేకూరింది. కాంగ్రెస్ నేతలకు తమ పార్టీ తలుపులు తెరిచే ఉన్నాయంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వీడీ శర్మ వ్యాఖ్యలు చేసిన మరుసటి రోజే ఈ పరిణామాలు చోటుచేసుకోవడం చర్చకు దారితీస్తోంది. కమల్ నాథ్ బీజేపీలో చేరనున్నారనే ఊహాగానాలపై వీడీ శర్మ శుక్రవారం స్పందించారు. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ వేడుకకు వచ్చిన ఆహ్వానాన్ని కాంగ్రెస్ తిరస్కరించిందన్నారు. ఈ నిర్ణయంతో ఆ పార్టీలో కొందరు అసంతృప్తితో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ప్రాణప్రతిష్ఠకు వెళ్లలేదని బాధపడ్డారన్నారు. అలాంటి వారికి తమ పార్టీలో తలుపులు తెరిచే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. నకుల్ నాథ్ మధ్యప్రదేశ్ నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక ఎంపీ.



వచ్చే ఎన్నికల్లోనూ తాను ఛింద్వాడా స్థానం నుంచి బరిలోకి దిగుతానని ప్రకటించారు. దీనిపై పార్టీ నుంచి అధికారిక స్పందన రాలేదు. నకుల్ పార్టీని వీడితే అది కాంగ్రెస్‌కు గట్టి దెబ్బే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. కమల్‌నాథ్ కుటుంబానికి ఛింద్వాడా కంచుకోట లాంటిదన్నారు. ఇక్కడి నుంచి వరుసగా తొమ్మిదిసార్లు వీరి కుటుంబసభ్యులే నెగ్గారు. 2019లో జరిగిన ఎన్నికల్లో భాజపా రాష్ట్రంలోని 28 స్థానాలను కైవసం చేసుకోగా.. మిగిలిన ఛింద్వాడాలో మాత్రం నకుల్ విజయం సాధించారు.

## భారత్ జోడో యాత్రకు తాత్కాలిక బ్రేక్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి17 : కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీచేపట్టిన భారత్ జోడో యాత్రకు తాత్కాలిక బ్రేక్ పడింది. హుటాహుటిన ఆయన తన సొంత నియోజకవర్గం కేరళలోని వయనాడ్‌కు బయల్దేరి వెళ్లారు. దీంతో ఆదివారం 3 గంటల వరకు యాత్ర వాయిదా పడింది. రాహుల్ యాత్ర ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో కొనసాగుతోంది. శుక్రవారమే భారత్ జోడో యాత్ర యూపీలోకి ప్రవేశించింది. ఈనెల 21 వరకు ఉత్తరప్రదేశ్‌లో యాత్ర కొనసాగనుంది. అయితే శనివారం వారణాసిలో యాత్ర కొనసాగుతుండగా.. వయనాడ్ నుంచి వచ్చిన సమాచారం మేరకు యాత్రను తాత్కాలికంగా వాయిదా వేశారు. వయనాడ్‌లో ఏనుగు దాడిలోమృతిచెందిన కుటుంబాన్ని రాహుల్ పరామర్శించనున్నారు.ఇందుకోసం రాహుల్ వారణాసి నుంచి వయనాడ్‌కు బయల్దేరివెళ్ళురు. అటవీ శాఖకు చెందిన ఎకో-టూరిజం గైడ్ ఇటీవల ఏనుగు దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. అతడు కోజికోడ్ మెడికల్ కాలేజీలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచాడు. దీంతో ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు రాహుల్ వయనాడ్ వెళ్ళురని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' ట్విట్టర్‌లో తెలియజేశారు. రాహుల్ గాంధీ అత్యవసరంగా వయనాడ్‌లో వెళ్తున్నారని.. భారత్ జోడో న్యాయ్ యాత్ర ఫిబ్రవరి 18న మధ్యాహ్నం 3 గంటలకు తిరిగి ప్రారంభమవుతుందని వెల్లడించారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర అన్ని రాష్ట్రాల్లో ఉత్సాహంగా సాగుతోంది. కార్యకర్తలను, ప్రజలను కలుసుకుని ఉత్తేజాన్ని నింపుతున్నారు. వచ్చే నెలలో ఈ యాత్ర ముగియనుంది.

## డొనాల్డ్ ట్రంప్‌కు షాకిచ్చిన న్యూయార్క్ కోర్టు
### పలు బ్యాంకులను మోసాలపై రూ.3వేల కోట్ల జరిమాన



న్యూయార్క్,ఫిబ్రవరి17 : అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే పలు కేసుల్లో నేరాభియోగాలు ఎదుర్కొంటున్న ఆయనకు తాజాగా న్యూయార్క్ కోర్టు మరో షాకిచ్చింది. పలు బ్యాంకులను మోసం చేసినందుకు 364 మిలియన్ డాలర్లు అంటే రూ.3వేల కోట్ల జరిమాన చెల్లించాలని ఆదేశించారు. డొనాల్డ్ ట్రంప్ తన ఆస్తులను ఎక్కువగా చూపించి బ్యాంకులు, బీమా కంపెనీలను మోసం చేశారనే ఆరోపణలున్నాయి. కొన్నేళ్ల పాటు ఇలా మోసపూరితంగా వ్యాపార రుణాలు, బీమా పొందారన్న అభియోగాలు ఉన్నట్లు ట్రంప్‌పై కేసు నమోదైంది. న్యూయార్క్ అటార్నీ జనరల్, డెమొక్రాట్ నేత లెటిటియా జేమ్స్ ఈ దావా వేయగా దీనిపై ఇటీవల రెండున్నర నెలల పాటు న్యాయస్థానం విచారణ జరిపింది. ఇందులో ట్రంప్‌పై ఉన్న అభియోగాలు రుజువవ్వడంతో 365 మిలియన్ డాలర్ల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఫిబ్రవరి 6న తీర్పునిచ్చారు. అంతేగాక, మూడేళ్ల పాటు న్యూయార్క్‌కు చెందిన ఏ సంస్థలోనూ ట్రంప్ ఆఫీసర్‌గా లేదా డైరెక్టర్‌గా ఉండకూడదంటూ నిషేధం విధించారు. ఇది సివిల్ కేసు కావడంతో జైలు శిక్ష వేయట్లేదని పేర్కొంది. ఈ తీర్పుపై అప్పీల్‌కు వెళ్తామని ట్రంప్ తరఫు న్యాయవాదులు వెల్లడించారు.రెండోసారి వైట్‌హౌస్‌కు వెళ్లేందుకు అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ట్రంప్‌కు గత కొంతకాలంగా న్యాయపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే పలు కేసుల్లో తనపై నేరాభియోగాలు నమోదయ్యాయి. ఇటీవల లైంగిక వేధింపులకు సంబంధించి పరువునష్టం కేసులో అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్ (80)కు 83.3 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.692.4 కోట్లు అదనంగా చెల్లించాలని మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు ఆదేశించింది. ఇదే కేసులో అంతకుముందు ఆయనకు 5 మిలియన్ డాలర్ల పెనాల్టీ విధించారు. 2022లో పన్ను చెల్లింపులకు సంబంధించిన మోసం కేసులో ట్రంప్‌కు 1.6 మిలియన్ డాలర్ల జరిమాన పడింది.

## కాళేశ్వరం విచారణకు సిట్టింగ్ జడ్జి అవసరం

ఆధారంగా జవాబుదారీ చర్యలను అమలు చేస్తామని ఉద్ఘాటించారు. అయితే ఈ నేపథ్యంలోనే అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిట్టింగ్ జడ్జిని కాళేశ్వరం విచారణకు ఇవ్వాలని హైకోర్టు ను కోరామని ఆయన వెల్లడించారు. జడ్జి లు తక్కువ ఉన్నారు అని హైకోర్టు నుంచి రిప్లై వచ్చిందని, మళ్ళీ లేఖ రాస్తామని ఆయన పేర్కొన్నారు. మా మ్యానిఫెస్టోలో జ్యూడిషియల్ విచారణ అని స్పష్టం చేసామని, సీబీఐ విచారణ కేంద్రం చేస్తా అంటే మేము వద్దు అన్నామని ఆయన పేర్కొన్నారు. సీబీఐ ఒకటే కాదు వాళ్ళు చేయాలనుకుంటే ED, CVC ఉందని, వాటితో విచారణ చేస్తే బీఅరెస్, బీజేపీ ఒకటవువ తారు అన్న అనుమానం మాకు ఉందన్నారు. కాగ్ నివేదిక మీద కూడా విచారణ జరిపిస్తా మని, గతంలో సిట్టింగ్ జడ్జి చేత పలు విచారణలు జరిగాయి, సిట్టింగ్ జడ్జి ని ఎపుడు ఇవ్వలేదు అన్న వాదనలు అవాస్తవమన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంటే కాళేశ్వరం మీద విచారణ జరిపించే వాళ్ళు సిట్టింగ్ జడ్జి ని ఇచ్చే వాళ్ళు విచారణకు అని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి అసెంబ్లీ లాబీలో చిట్ చాట్ నిర్వహించారు. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మిషన్ భగీరథ ఫెయిల్యూర్ స్కీమ్ అని, గ్రౌండ్‌లో సర్వే చేయకుండా వేల కోట్లు ఖర్చు పెట్టి స్కీమ్ స్టార్ట్ చేశారన్నారు. ఊర్లలో మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడం,అవి క్లీన్ గా లేకపోవడంతో పబ్లిక్ మినరల్ వాటర్ తాగుతున్నారని, మిషన్ భగీరథ ఓపెనింగ్ పైలాన్ నా నియోజకవర్గంలో చౌటప్పల్‌లో హరీష్ ఓపెన్ చేశారన్నారు. 3 రోజుల కు ఒక సారి చౌటప్పల్ లో నీళ్లు వస్తున్నాయి అవి క్లీన్ గా ఉండటం లేదని, మునుగోడు, దేవరకొండ కు సాగు నీరు ఇవ్వాలని సీఎం కి వినతి పత్రం ఇస్తామన్నారు. డిండి ప్రాజెక్టు కోసం ఎదుల రిజర్వాయర్ నుంచి నీళ్లు తీసుక రావడం కోసం ప్లాన్ రెడీ చేసామని, మునుగోడు, దేవరకొండ లో 3.60 లక్షల ఎకరాల కు నీళ్లు వస్తాయని ఆయన అన్నారు.

## శ్వేతపత్రం సత్యదూరం
### శ్వేతపత్రమంతా తప్పుల తడక..మంత్రి ఉత్తమ్ చెప్పినవన్నీ అబద్ధాలే
### కేఆర్ఎంబీ గెజిట్‌ను వ్యతిరేకించాం..బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,ఫిబ్రవరి17 : శ్వేతపత్రమంతా తప్పుల తడకగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. కాళేశ్వరం, రాష్ట్రంలో ఇతర ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వగా.. దానిపై హరీష్ రావు మాట్లాడుతూ.. ఆయన చెప్పినవన్నీ అబద్ధాలేనని ఆరోపించారు. శ్వేత పత్రంలో అన్నీ తప్పులే ఉన్నాయన్నారు. రూ.775 కోట్ల వ్యయంతో మిడ్ మానేరు, ఎల్లంపల్లి ప్రాజెక్టులను తామే పూర్తి చేశామన్నారు. అలాగే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై కూడా తాము కేంద్రానికి ఫిర్యాదు చేశామని హరీష్ రావు సభలో సభ్యులకు తెలిపారు. కేఆర్ఎంబీ గెజిట్ నోటిఫికేషన్ ను గతంలోనే తాము వ్యతిరేకించామన్నారు. అన్నీ అసత్యాలే చెప్పి.. గత ప్రభుత్వంపై బురదచల్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఇది వైట్ పేపర్ కాదు.. ఫాల్స్ పేపర్ అని హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. ఇది చాలా పెద్ద మేటర్ అని.. ఇరిగేషన్ పై పూర్తిగా చర్చించేందుకు కనీసం 2 గంటల సమయమైనా కావాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సభను తప్పుదోవ పట్టించే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ అనుభవించిన కరువు బాధలను, నీళ్ల గోసలను, అంతులేని వివక్షను, అడ్డులేని దోపిడీని చూసి ఆగ్రహించి పాటరాయని కవి. గళమెత్తని గాయకుడు లేడు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. నీటిపారుదల శాఖపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడుతూ పలు పాటలను గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నీటి గోస గురించి కవులు రాసిన పాటలను హరీశ్‌రావు సభ ముందుంచారు. ప్రజా యుద్ధనౌక గద్దర్, అందెశ్రీ, కవి జయరాజు రాసిన పాటలను గుర్తు చేశారు హరీశ్‌రావు.

# ఇరాన్‌లో ఓ వ్యక్తి ఘాతుకం

## తుపాకీ కాల్పులు.. 12 మంది మృతి

ఇరాన్,ఫిబ్రవరి17 : ఇరాన్‌లో ఓ వ్యక్తి ఘాతుకానికి తెగబడ్డాడు. తుపాకీతో కాల్పులకు తెగబడడంతో తండ్రితో సహా 12 మంది బంధువులు ప్రాణాలు కోల్పోయారు. అనంతరం నిందితుడ్ని భద్రతా బలగాలు కాల్చి చంపాయి. కుటుంబంలో కలహాలు చోటుచేసుకోవడంతో ఓ కుమారుడు విచక్షణ కోల్పోయి రైఫిల్ తీసుకుని కాల్పులకు పాల్పడ్డాడు. దీంతో తండ్రి, సోదరులు.. మొత్తం 12 మంది బంధువులు ప్రాణాలు వదిలారు. అనంతరం ఇరాన్‌లోని దక్షిణ-మధ్య ప్రావిన్స్ కెర్మాన్‌లో భద్రతా బలగాలు నిందితుడ్ని కాల్చి చంపినట్లు పోలీసులు తెలిపారు. ఓ మారుమూల గ్రామీణ ప్రాంతంలో కుటుంబ కలహాల కారణంగా నిందితుడు ఈ కాల్పులకు తెగబడినట్లు వారు తెలిపారు. రెండేళ్ల క్రితం పశ్చిమ ఇరాన్‌లో కూడా ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. ప్రభుత్వ సంస్థ నుంచి తొలగించబడిన ఓ ఉద్యోగి ముగ్గురిని కాల్చి చంపాడు. అనంతరం అతడు ఆత్మహత్య చేసుకున్నాడు. తాజాగా మరోసారి ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది.

# జయసాయి రెడ్డికి "సంసద్ మహారత్న" అవార్డు

హైదరాబాద్,ఫిబ్రవరి17 : వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయి రెడ్డికి "సంసద్ మహారత్న" అవార్డు వరించింది. తెలంగాణ గవర్నర్ తమిళ్ సై, జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హన్స్ రాజ్ అహిర్, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ ఈ అవార్డును ప్రదానం చేశారు. టూరిజం, రవాణా, సాంస్కృతిక శాఖ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా విజయసాయి రెడ్డి అత్యుత్తమ పనితీరుకు గాను అవార్డు దక్కింది. మాజీ చైర్మన్ టీజీ. వెంకటేష్ తో కలిపి అవార్డు అందుకున్నారు ఎంపీ విజయసాయి రెడ్డి. మహారాష్ట్ర సదన్ లో జరిగిన కార్యక్రమంలో ఎంపీలు అధిర్ రంజన్ చౌదరి, సుప్రియ సులే, శ్రీకాంత్ ఏక్ నాథ్ షిండే, హీనా గవిట్, జయంత్ సిన్హా తదితరులు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గవర్నర్ తమిళ సై మాట్లాడుతూ.. మహిళలకు అన్ని రంగాల్లో సరైన అవకాశాలు కల్పించాల న్నారు. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ల బిల్లు పార్లమెంట్ పాస్ చేయడం చరిత్రాత్మకమని తమిళసై వ్యాఖ్యానించారు. పార్లమెంట్ లో జరిగే చర్చలు ఆధారంగా చట్టాల ఉద్దేశం తెలుస్తుందని, తెలంగాణ కొత్త రాష్ట్రానికి యంగ్ గవర్నర్ ఎలా పని చేస్తారని నా మీద విమర్శలు వచ్చాయన్నారు తమిళిసై. కానీ నా పనితీరు తో రెండో రాష్ట్రానికి లెఫ్టినెంట్ గవర్నర్ అవకాశం వచ్చిందని, గైనకాలజిస్ట్ గా కొత్త శిశువు డెలివరీ చేసినట్లుగా తెలంగాణ కొత్త రాష్ట్రాన్ని కూడా సరిగ్గా నిర్వహించానన్నారు. పురుషులతో పాటు మహిళలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని, అప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని ఆమె వ్యాఖ్యానించారు. అనంతరం జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హన్సరాజ్ ఆహిర్ మట్లాడుతూ.. పార్లమెంట్ లో వివిధ పద్ధతుల్లో ప్రజా సమస్యలు లేవనెత్తాలని, ప్రభుత్వాన్ని సరైన దిశలో నడిపేందుకు ఎంపీలు నిరంతరం ప్రశ్నించాలన్నారు.

# గోవా జైల్‌నుంచి డ్రగ్స్‌దందా

## రూ.8 కోట్ల మత్తుపదార్థాల కేసులో మరో ఇద్దరు అరెస్ట్

హైదరాబాద్,ఫిబ్రవరి17 : హైదరాబాద్ నగరంలోని పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో దాదాపు 8 కోట్ల రూపాయల విలువ చేసే డ్రగ్స్ కేసులో మరో కీలక నిందితుడు సౌరవ్ ను అదుపులోకి తీసుకున్నారు. టీఎస్ న్యాబ్ పోలీసులు పుణెలో సౌరవ్‌ను అరెస్ట్ చేసి హైదరాబాద్ కు తీసుకొచ్చారు. పంజాగుట్ట పోలీసులు విచారణ తర్వాత కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తీసుకెళ్లారు. మరోవైపు స్టాన్లీని ఐదు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని కీలక సమాచారాన్ని విచారిస్తున్నారు. ఇక, వ్యాపార వీసాపై వచ్చిన స్టాన్లీ గోవాలో బట్టల వ్యాపారం చేస్తున్న టైంలో కండోలిమ్ ప్రాంతంలో ఉంటున్న డ్రగ్స్ సరఫరా చేసే నైజీరియన్లతో పరిచయం ఏర్పడింది. ఇందులో భాగంగా ఓక్రా సహా మరో ఇద్దరితో కలిసి నిందితుడు చిన్న మొత్తంలో మత్తు పదార్థాలు అమ్మకం ప్రారంభించాడు.. రెండేళ్ల క్రితం ఓక్రా సహా మరో ఇద్దరు డ్రగ్స్ కేసులో అరెస్టై జైలుకు వెళ్లిపోగా.. దీంతో స్టాన్లీకి విదేశాల నుంచి డ్రగ్స్ వచ్చే మార్గం క్లోజ్ అయింది.అయితే, గోవా జైలు నుంచే ఓక్రా డ్రగ్స్ బిజినెస్ కొనసాగించాడు. ఇందులో ఓక్రాకి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ సౌరభ్ సహకరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నైజీరియా నుంచి డ్రగ్స్ తెప్పించి సౌరభ్‌కు ఓక్రా ఇచ్చేవాడు.. ఓక్రా ఆదేశాలతో స్టాండ్లీకి సౌరభ్ డ్రగ్స్ సరఫరా చేశాడు. అలాగే, తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అధికారుల సమాచారంతో గోవా జైలులో సోదాలు చేయగా.. జైలులో ఉన్న ఓక్రా దగ్గర 16 సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఓక్రాతో పాటు పలువురు జైలు నుంచే డ్రగ్స్ బిజినెస్ లో పాల్గొన్న వారిని అరెస్ట్ చేసి పంజాగుట్ట పోలీసులు రిమాండ్ కు తరలించారు.

# రైతుల సమస్యలపై దిగివచ్చిన కేంద్రం

(మొదటిపేజీ తరువాయి)

పరిష్కరించేందుకు అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోంది. చర్చల కోసం రైతు సంఘాల ప్రతినిదుల పేర్లను కూడా కమిటీ కొరే అవకాశం ఉన్నట్లుగా సమాచారం. రైతుల డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యవసాయ రంగంలో పని చేస్తున్న ఇతర ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలతో సహా వాటాదారులతో చర్చలు అవసరమని ప్రభుత్వం విశ్వసిస్తోంది. ప్రస్తుతం పంజాబ్-హర్యానా సరిహద్దులోని శంభు ఖనౌరీ పాయింట్ల వద్ద రైతులు నిరసన తెలుపుతున్నారు. అక్కడే క్యాంపులు ఏర్పాటు చేసుకున్నారు. కీలక డిమాండ్ అయిన ఎంఎస్పికి చట్టపరమైన హామీ ఇవ్వడంపై కేంద్రం ఆర్డినెన్స్ తీసుకురావాలని రైతు నాయకుడు సర్వన్ సింగ్ పంధేర్ శనివారం డిమాండ్ చేశారు. ఇప్పటికే కేంద్ర మంత్రులు అర్జున్ ముండా, పీయూష్ గోయల్, నిత్యానంద్ రాయ్ రైతు నేతలతో మూడుసార్లు చర్చించారు. ఆదివారం నాలుగో విడత చర్చించనున్నారు.

# తెలంగాణలో అధికారుల బదిలీల పర్వం

(మొదటిపేజీ తరువాయి)

ఇన్స్పెక్టర్లు, 23 మంది రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్లు, ఏడుగురు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్లు బదిలీ అయ్యారు. ఇదిలా ఉంటే.. నిన్న రాష్ట్రంలో డీఎస్పీల బదిలీలు కొనసాగాయి. తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పని చేస్తోన్న 95 మంది డీఎస్పీలను బుధవారం బదిలీ చేయగా.. తాజాగా గురువారం మరో 26 మంది డీఎస్పీలను బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే రెవెన్యూ, ఆబ్కారీ, పంచాయతీరాజ్ శాఖలో పెద్ద ఎత్తున అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. బుధవారం హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో కొనసాగుతున్న డీఎస్పీలను, ఏసీపీలను బదిలీ చేశారు. రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులను బదిలీ చేశారు. మూడేళ్లుగా ఒకేచోట పని చేస్తోన్న, సొంత జిల్లాల్లో పని చేస్తోన్న అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ గత డిసెంబర్‌లో ఆదేశించింది. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారులను బదిలీ చేసినట్లు సమాచారం.

# కులగణనపై తలాతోక లేని తీర్మానం

(మొదటిపేజీ తరువాయి)

తలాతోక లేని తీర్మానం చేయడం పట్ల తాము తీవ్ర నిరసన తెలియజేస్తున్నామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు సమాధానం చెప్పాలని కవిత ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.బీహార్, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించి నిధులు కేటాయించడమే కాకుండా కులగణన పూర్తి చేయడానికి నిర్ణీత గడువును విధించాయని గుర్తు చేశారు. దాంతో బీహార్ లో బీసీల మొత్తం రిజర్వేషన్లను ఆ రాష్ట్ర ప్రభుత్వం 75 శాతానికి పెంచగలిగిందని, ఎంబీసీలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, బీసీలకు అదనంగా 28 శాతం కల్పించి 43 శాతానికి పెంచిందని వివరించారు. కాబట్టి బీసీ కులగణనకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీ సబ్ ప్లాన్ కు కూడా చట్టబద్ధత కల్పించాలని, బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్లు కేటాయించాలి సూచించారు. అందరికీ ఆరాధ్య దైవమైన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సబ్ ప్లాన్ కు అతీగతీ లేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉన్నట్లు కనిపించడం లేదన్నారు. కౌన్సిల్ లో తాము ప్రశ్నిస్తే కూడా మంత్రులు జవాబు చెప్పలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి బీసీ వ్యతిరేక చరిత్ర అని మండిపడ్డారు. మండల్ కమిషన్ సమయంలో పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా మాట్లాడడారని చెప్పారు. 2011లో యూపీఏ ప్రభుత్వం రూ. 4500 కోట్లు ఖర్చు చేసి దేశవ్యాప్తంగా కులగణన చేసిందని, కానీ నివేదిక మాత్రం బయటపెట్టాలని తెలిపారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఇప్పుడు బీసీల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధ్యత లేకుండా మాట్లాడుతుండడాన్ని ఖండిస్తున్నామని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఒకే కుటుంబ దగ్గర ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా తప్పుబట్టారు. 2011లో దేశవ్యాప్తంగా చేపట్టి కులగణన వివరాలు గాంధీ కుటుంబం దాచిపెట్టుకుందా ? అని ప్రశ్నించారు. కులగణన చేసిన తర్వాత మూడేళ్ల పాటు యూపీఏ అధికారంలో ఉండిందని అయినా ఆ నివేదికను బహిర్గతం చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకుచితమైన వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని కల్వకుంట్ల కవిత సూచించారు.

# కోర్టుకు వర్చువల్‌గా హాజరైన కేజ్రీవాల్

## మద్యం కేసులో ఈడీ ఫిర్యాదుపై విచారణ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17 : మద్యం కుంభకోణంకేసుకు సంబంధించిన వ్యవహారంలో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు విచారణకు వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ఫిర్యాదుపై కోర్టు ఇటీవల సమన్లు ??జారీ చేసింది. అసెంబ్లీలో విశ్వాస పరీక్ష ఉన్నందున నేటి విచారణకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోర్టును కేజ్రీవాల్ కోరారు. తదుపరి విచారణకు వ్యక్తిగతంగా హాజరవుతానని తెలిపారు. ఇందుకు అంగీకరించిన కోర్టు తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది. ఈ కేసులో ఈడీ ఇచ్చిన నోటీసులకు సీఎం స్పందించకపోవడంతో దర్యాప్తు సంస్థ కోర్టును ఆశ్రయించింది. కేజ్రీవాల్ విచారణకు సహకరించడం లేదంటూ రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో ఈడీ ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం సీఎంకు సమన్లు ఇచ్చింది. ఈ క్రమంలోనే ఆయన నేడు కోర్టు ఎదుట వర్చువల్‌గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.ఇటీవల కేజ్రీవాల్‌కు ఈడీ మరోసారి సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 19న విచారణకు రావాలని నోటీసులిచ్చింది. అంతకుముందు ఐదుసార్లు విచారణకు పిలవగా.. అరవింద్ కేజ్రీవాల్ గైర్హాజరయ్యారు. కాగా.. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే సీబీఐ గతేడాది ఏప్రిల్‌లో కేజ్రీవాల్‌ను 9 గంటలు ప్రశ్నించారు. ఇప్పుడు ఈడీ నమోదు చేసిన కేసులోనూ సమన్లు అందాయి. ఇదే కేసుకు సంబంధించి ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా, ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్ ప్రస్తుతం జైల్లో ఉన్నారు. ఇదిలా ఉండగా.. కేజ్రీవాల్ ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానంపై నేడు అసెంబ్లీలో చర్చ జరగనుంది. అనంతరం దీనిపై ఓటింగ్ కూడా చేపట్టనున్నారు. తప్పుడు కేసులు బనాయించి ఇతర రాష్ట్రాల్లోని పార్టీలను విచ్ఛిన్నం చేయడం, ప్రభుత్వాలను పడగొట్టడం మనం చూస్తున్నామని ఆరోపించారు. మద్యం పాలసీ కేసు సాకుతో ఆప్ నేతల్ని అరెస్టు చేయాలని వారు భావిస్తున్నారని అన్నారు. ఆప్ ఎమ్మెల్యేలు ఎవరూ వీడిపోలేదని ప్రజలకు చూపించేందుకు అరవింద్ కేజ్రీవాల్ విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడుతునట్లు తెలిపారు.



# మేడారంలో తాత్కాలిక బస్ స్టేషన్

## ప్రారంభించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,ఫిబ్రవరి17 : మేడారంలో భక్తుల కోసం తాత్కాలిక బస్ స్టేషన్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. 55 ఎకరాల్లో బెస్ క్యాంప్‌తో కూడిన బస్ స్టాండ్ ను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఒకే సారి 30 వేల మంది క్యూ లైన్లో ఉండేలా బేస్ క్యాంప్ ఏర్పాటు చేశారు అధికారులు. మేడారం వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని మంత్రి సీతక్క వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ , పొంగులేటి సుధాకర్ ప్రారంభానికి రాలేక పోయారని ఆమె వెల్లడించారు. గతంతో పోలిస్తే 20 ఎకరాలను ఎక్కువగా బస్ స్టాండ్ ను విస్తరించామని ఆమె పేర్కొన్నారు. భక్తులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేశామని, రెండు సంవత్సరాల కొకసారి సమ్మక్క, సారక్క వన దేవతలు బయటకు వస్తారన్నారు. డబ్బులతో సంబంధం లేకుండా ప్రజలు వచ్చే పండుగ మేడారం జాతర అని ఆమె అన్నారు. వందల కిలోమీటర్లు బంగారాన్ని నెత్తిన పెట్టుకొని వస్తారని, మేడారం కు వచ్చే దారిలో పార్కింగ్, తాత్కాలిక బస్ స్టాండ్లను ఏర్పాటు చేశామన్నారు. మేడారం జాతర విజయవంతం లో టీ ఎస్ ఆర్టీసీ కృషి ఎంతో ఉంటుందని, భక్తులు స్వీయనియంత్రణ తో దర్శనం చేసుకోవాలనీ కోరుతున్నామన్నారు. తెలంగాణలోని ములుగు జిల్లాలో ఫిబ్రవరి 21న ప్రారంభమయ్యే ప్రసిద్ధ గిరిజన జాతర సమ్మక్క సారక్క మేడారం జాతర కోసం రైల్వే మంత్రిత్వ శాఖ ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది . ఫిబ్రవరి 21 నుండి ఫిబ్రవరి 24 వరకు రైళ్లు నడపనున్నట్లు కేంద్ర పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి ద్వైవార్షిక కార్యక్రమం కోసం భక్తులు మేడారం వెళ్లేందుకు ఈ ప్రత్యేక రైళ్లు దోహదపడతాయి. ప్రత్యేక రైళ్లు 07017/07018 సిర్పూర్ కాగజ్‌నగర్ %--% వరంగల్ %--% సిర్పూర్ కాగజ్‌నగర్, 07014/07015: వరంగల్ %--% సికింద్రాబాద్ %--% వరంగల్ , 07019/0720 నిజామాబాద్ %--% వరంగల్ %--% నిజామాబాద్ ఈ రైళ్లు సికింద్రాబాద్, హైదరాబాద్, సిర్పూర్ కాగజ్‌నగర్, బెల్లంపల్లి, మంచిర్యాలు, రామగుండం, పెద్దపల్లి, జమ్మికుంట, భోంగీర్, జనగాం, ఘన్‌పూర్, కామారెడ్డి, మనోహరాబాద్, మేడ్చల్, ఆలేరు తదితర ప్రాంతాలకు కనెక్టివిటీని నిర్ధారిస్తాయి. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు, సంరక్షించేందుకు, గిరిజన వర్గాల సంక్షేమానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి అన్నారు. సమ్మక్క సారక్క జాతరకు ప్రత్యేక రైళ్లతో పాటు జాతర నిర్వహణకు కేంద్రం రూ.3 కోట్లు మంజూరు చేయనుంది.



# మేము ఎవరికి వ్యతిరేకం కాదు

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో అనేక సార్లు సభను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరించారు.. ఆ మాజీ మంత్రి తీర్మానంపై అనుమానం వ్యక్తం చేయడం శోచనీయం అని పొన్నం ప్రభాకర్ అన్నారు.ఆ మాజీ మంత్రికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే 10 సంవత్సరాల్లో మీ గొంతు ఎందుకు మాట్లాడలేకపోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సకల జనుల సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదు? మీరు ఎప్పుడైనా మీ పార్టీ ఇంటర్నల్ మీటింగ్ లో అడిగారా?.. నిన్న సలహాలు సూచనలు ఇవ్వమంటే.. ఎంత సేపు విమర్శలు చేసే ఆలోచనతో పోతున్నారు.. అనుమానాలు పక్కన పెట్టి ఇప్పటికే కుల గణన జరిపిన అయా రాష్ట్రాల నుంచి తెలుసుకోవాలి అని ఆయన చెప్పుకొచ్చారు. జనగణన సర్వే 100 శాతం ప్రయోజనం జరిగే విధంగా ముందుకు పోతాం.. నిధుల కొరత లేదు.. ఎలాంటి అనుమానం అవసరం లేదు.. మురళీధర్ రావు కమిషన్ లో విద్యార్థి దశగా ఉన్నప్పటి నుండే దీనిపై ఉద్యమించాం.. పార్లమెంట్ లో బిల్లు ఆమోదం పొందే వరకు మేము ఉన్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.ఇక, కులగణన 1931లో చేసిన తరువాత 2011లో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో జరిగింది అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. ఆ తరువాత ఇప్పుడే కుల గణన జరుగుతుంది.. భవిష్యత్ లో ఫిబ్రవరి 16 మరో చారిత్రాత్మక ఘట్టం.. మా పార్టీ నాయకత్వం అన్ని రకాలుగా సహకరించారు.. మేధావులు ఎవరైనా సలహాలు సూచనలు చెప్పాలి.. ఇది కాంగ్రెస్ పార్టీ నిర్ణయం అమలు చేసి తీరుతాం.. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు అమలు చేశాం.. ఇది కూడా నా డిపార్ట్మెంట్ పరిధిలో కులగణన తీర్మానాన్ని ప్రవేశపెట్టాం అని ఆయన చెప్పారు. బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామని.. ఎంబీసీ కోసం గత ప్రభుత్వం వెయ్యి కోట్లు ఇచ్చి రూపాయి కూడా విడుదల చేయలేదు.. మున్నూరు కాపు, ముదిరాజ్, యాదవ్, పద్మశాలిలకి ప్రత్యేక సంస్థ ఉండడానికి కృషి చేస్తాం.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒక్కోటి చేస్తామన్నారు. సర్కార్ వచ్చి 70 రోజులు కాలేదు.. ఎవరు ఆందోళన చెందవద్దు.. సకల జనుల సర్వే రిపోర్ట్ సభ ముందుంచాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కాగా తెలంగాణ శాసనసభ శుక్రవారం ఓ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. జనాభా దామాషా ప్రకారం తమ వాటా తమకు కల్పించాలంటూ బీసీ వర్గాలు దశాబ్దాలుగా చేస్తున్న డిమాండ్ల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల వేళ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చెప్పినట్లు 'ఎంత జనాభాకు.. అంత వాటా' విధానానికి కట్టుబడిన తెలంగాణలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టాలని ప్రభుత్వం తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని ప్రజలందరి వాస్తవ స్థితిగతులు, వారి వివరాలను శాస్త్రీయంగా సేకరించేందుకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాల ప్రణాళికలను రూపొందించడానికి వీలుగా ఈ కులగణనను చేపట్టనున్నారు. భారత రాజ్యాంగంలోని 15(4), 16(4) (5) ప్రకారం బీసీలకు విద్య- ఉద్యోగాల్లో కల్పించిన రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయటానికి ఇది అత్యంత అవసరం. ఇప్పటి వరకు తెలంగాణలో ఏ కులాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో ఏ మేరకు ప్రాతినిధ్యం ఉంది? ఏయే కులాలు వివక్షకు గురవుతున్నాయి? ఆయా కులాల్లోని అసమానతలు ఏ స్థాయిలో ఉన్నాయి? వంటి అంశాలు కులగణనతో స్పష్టంగా తెలుస్తాయి. ఇవన్నీ తెలియాలంటే.. ముందుగా కులాల వారీగా జనాభా, వారి వివరాలు తెలియాలి.మన రాజ్యాంగం పంచాయతీ రాజ్, మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లు అమలు కావాలంటే.. వార్డు మొదలు మండలం, మున్సిపాలిటీ వరకు అక్కడ జనాభా ఎంత? అందులో బీసీ జనాభా ఎంతో తెలియాలి. ఒకవేళ అక్కడ బీసీ జనాభా ఎక్కువ ఉంటే.. ఆ సీట్లను బీసీలకు కేటాయిస్తారు. కానీ.. చట్టబద్ధమైన కులగణన వివరాలు లేకపోవటంతో ప్రస్తుతం లాటరీ పద్ధతిలో బీసీలకు స్థానాలు కేటాయిస్తున్నారు. ఏ గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను బీసీలకు కేటాయించాలి? ఏ మేరకు ఇవ్వాలనేదానిపై పలు కోర్టు కేసులూ నడుస్తున్నాయి. సమగ్ర బీసీ కులగణన జరిగితే.. ఈ తలనొప్పులన్నీ శాశ్వతంగా తప్పిపోతాయి. 1992లో వచ్చిన మండల్ కమిషన్ కేసులో సందర్భంగా సుప్రీంకోర్టు 11 మంది జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం.. బీసీ కులాల ఆర్థిక, సామాజిక ప్రగతిని పరిశీలించి, వారిలో అభివృద్ధి చెందిన కులాలను బీసీ జాబితా నుంచి తొలగించాలని తీర్పు చెప్పింది. అది అమలు కావాలంటే.. కులాల వారీ జనాభా, ఆయా కులాల్లోని ఉద్యోగుల వాటా, విద్యావంతుల శాతం వంటి లెక్కలు తేలాలి. కనుక కులగణన అవసరమే. రిజర్వేషన్ల కేసులు సుప్రీంకోర్టు, హైకోర్టు ముందుకు వచ్చిన ప్రతిసారీ స్పష్టమైన కులగణన చేయాలంటూ ఆయా కోర్టులు కేంద్రానికి ఆదేశాలు ఇస్తూనే వచ్చాయి. ఇక.. 1992 మండల్ కేసు, 2006లో కేంద్ర విద్యాసంస్థల్లో రిజర్వేషన్లపై పెట్టిన కేసు, 2010లో పంచాయతీరాజ్ రిజర్వేషన్ల కేసు ఇలా పలు కేసుల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు బీసీ కులాల లెక్కలు తేల్చాలని పేర్కొంది. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు ఉన్నా.. కేవలం ఎస్సీ, ఎస్టీలకు కులగణన జరుగుతోంది. దీనివల్ల వారు తమ జనాభాకు అనుగుణంగా అన్ని రంగాల్లో రిజర్వేషన్లు పొందుతున్నారు. అటు.. కేంద్రంలో, రాష్ట్రాల్లో ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి వారికోసం బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయి. కానీ.. బీసీల విషయంలో ఇది జరగటం లేదు. బీసీ జనాభా లెక్కలు బయటికొస్తే.. బీసీలకు ఆ వెసులుబాటు లభిస్తుంది. 1971 నాటి అనంతరామన్ కమిషన్, 1989 నాటి మండల్ కమిషన్ నివేదికల ఆధారంగా ఇన్నాళ్లుగా మనం బీసీలకు విద్య, ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వస్తుండగా, గత 30 ఏళ్లలో బీసీల్లో వచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రగతి మీద సాధికారమైన లెక్కలేవీ లేవు. కనుక తాజా బీసీ గణన ఈ లోటును తీరుస్తుంది. దీనివల్ల అభివృద్ధి చెందిన బీసీ కులాలను జాబితా నుంచి తొలగించి, వెనకబడిన బీసీ కులాలకు న్యాయం చేయవచ్చు.

# పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ గ్రీన్ సిగ్నల్

వ్యాప్తంగా ఆయా పార్టీలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి. ఓ వైపు ఎన్డీఏ.. ఇంకోవైపు ఇండియా కూటమి ఎన్నికల్లో గెలుపు కోసం ప్రణాళికలు రచిస్తున్నాయి. తాజాగా దేశ రాజధాని ఢిల్లీ వేదికగా కమలనాథులు సమావేశమయ్యారు. 2024 ఎన్నికల్లో 400 సీట్లు గెలుపొందడం కోసం ఏం చేయాలన్నదానిపై మేథోమదనం చేస్తున్నారు. ఇప్పటికే మోడీ పార్లమెంట్‌లో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమికి 400 సీట్లు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఇంకోవైపు విపక్ష పార్టీలు కూడా ఇండియా కూటమిగా ఏర్పడ్డారు. కానీ.. వారిలో ఐక్యత లోపించింది. ఎవరికి వారే యమునా తీరు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. తృణమూల్ కాంగ్రెస్, ఆప్, సమాజ్‌వాదీ పార్టీలు కూటమిలో ఉన్న కూడా సొంతంగా బరిలోకి దిగుతున్నారు. దీంతో బీజేపీని ఎదుర్కొనేందుకు ఏర్పడ్డ కూటమి కాస్తా బలహీనపడింది. ఇండియా కూటమిలోని అనైక్యతను క్యాష్ చేసుకునేందుకు కమలనాథులు వ్యూహాలు రచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇండియా కూటమి ఎలా ముందుకు సాగుతుందో వేచి చూడాలి.ఇక కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర అంటూ దేశ వ్యాప్తంగా తిరుగుతున్నారు. ఈ యాత్ర కాంగ్రెస్‌కు ఎంత మైలేజ్ ఇస్తుందో వేచి చూడాలి.




# తెలంగాణలో 12 మంది అడిషనల్ ఎస్పీల బదిలీ

హైదరాబాద్,ఫిబ్రవరి17 : తెలంగాణ పోలీసు శాఖలో బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీగా డీఎస్పీలు, ఏఎస్పీలను బదిలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో 12 మంది అడిషనల్ ఎస్పీలకు స్థానచలనం కలిగించింది. ఈ మేరకు డీజీపీ రవిగుప్తా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం.. నిజామాబాద్ అడిషనల్ డీసీపీగా ఎస్ రమేశ్, ఆదిలాబాద్ అడిషనల్ ఎస్పీగా సురేందర్ రావు, హైదరాబాద్ ట్రాఫిక్-3 అడిషనల్ డీసీపీగా రామారావు, సైబరాబాద్ క్రైమ్ అడిషనల్ డీసీపీగా శ్రీనివాసులు, మెదక్ అడిషనల్ ఎస్పీగా రెహ్మాన్, నిర్మల్ అడిషనల్ ఎస్పీగా శివకుమార్ నియమితులయ్యారు.

# తెలంగాణ ఇచ్చింది మేమే.. తెలంగాణ తెచ్చింది మేమే..

- ప్రాజెక్టులల్లో తప్పులపై హరీష్ క్షణాపణ చెప్పాలి
- తప్పుల్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి17 : తెలంగాణ రాష్ట్రంలో నిర్మించిన ప్రాజెక్టులపై అసెంబ్లీలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్వేతపత్రం విడుదల చేయగా.. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మేడిగడ్డపై కాగ్ ఇచ్చిన నివేదికపై చర్చ పెడితే.. కాంగ్రెస్ కు సెల్ఫ్ గోల్ అవుతుందన్నారు.రాష్ట్రంలో ప్రాజెక్టుల విషయం జరిగిన తప్పులను ఇప్పటికైనా ఒప్పుకుని హరీష్ రావు క్షణాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పని చెప్పి.. తప్పుల్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఏ దేవుడు చెప్పాడో గానీ.. కేసీఆర్ మేడిగడ్డ దగ్గరే ప్రాజెక్టును కట్టాలని చెప్పారని, ఇంజనీర్ల కమిటీ తమ్మిడిహట్టి వద్దే ప్రాజెక్టు నిర్మించాలని చెప్పిందన్నారు. కేసీఆర్ హరీష్ కలిసి తెలంగాణకు తీరని ద్రోహం చేశారని దుయ్యబట్టారు. తెలంగాణ ఇచ్చింది మేమే, తెలంగాణ తెచ్చింది మేమే.. పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు సమయంలో కేసీఆర్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ నెమలికే నాట్యం నేర్పినట్లు మాట్లాడుతున్నారని అన్నారు.

# హర్యానాలో కురుమ సంఘం భవనానికి కృషి చేస్తా

## గవర్నర్ బండారు దత్తాత్రేయ

హైదరాబాద్,ఫిబ్రవరి17 : హర్యానా రాష్ట్రంలో కురుమ సంఘం భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం ద్వారా కేటాయించేందుకు కృషి చేస్తానని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర కురుమ సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం ఆధ్వర్యంలో నిర్వహించిన షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ డెలిగేట్స్ 2024 సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ కురుమలు రాజకీయంగా రాణించి, చట్ట సభలలో ప్రాతినిధ్యం వహించాల్సిన అవసరంఉందని పేర్కొన్నారు. హర్యానాలో కురుమ అకాడమిక్ హాస్టల్ భవనం కోసం స్థలం కావాలని ఎమ్మెల్సీ కోరగా ప్రభుత్వం తరపున కేటాయించేందుకు గాను తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మాజీ కర్నాటక మంత్రి హెచ్ఎం రేవన్న మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 12 కోట్ల మంది కురుమలు ఉన్నారని, ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా కురుమలను పిలుచుకుంటారని తెలిపారు.

# కరిగిపోతున్న యువతరం విదేశీ కలలు!

మెరికా, కెనడా, బ్రిటన్ వంటి దేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు, నూతన విధానాలు భారతీయ విద్యార్థులకు ప్రతికూలంగా మారుతున్నాయి. బోధనా రుసుములతోపాటు ఇతర ఫీజులు ఇబ్బడి ముబ్బడిగా పెరటంతో పాటు ..భారతీయుల పట్ల పెరుగుతున్న వివక్ష కూడా ఇందుకు కారణాలే. ముఖ్యంగా అమెరిక, కెనడాల్లో భారతీయులపై దాడులు పెరిగాయి. ఇటీవల నెలరోజుల వ్యవధిలోనే అమెరికాలో ఏడుగురు భారతీయులు దుర్మరణం పాలవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇక, 2018 నుంచి 403 భారతీయ విద్యార్థులు విదేశాల్లో చనిపోగా.. 91 మరణాలు కెనడాలోనే సంభవించాయి. అయినప్పటికీ 2024లో 18లక్షల మంది భారతీయ విద్యార్థులు చదువుల నిమిత్తం విదేశాలకు వెళ్తారని అంచనా. వీరిలో అత్యధికుల గమ్యస్థానాలు కెనడా, అమెరికాలే. ఇటీవల అమెరికా టెక్ సంస్థల్లో ఉద్యోగావకాశాలు అడుగంటిపోయాయి. జీత భత్యాలు మునుపటి మాదిరిగా లేవు. డాలర్ కలలతో అమెరికాకు రావద్దని అక్కడి మన భారతీయులు సలహా ఇస్తు న్నారు. అయినా సరే, అమెరికాకు వెళ్లటం ఆగడంలేదు. 2022-23లో 2,68,932 మంది భారతీయులు చదువుల కోసం అమెరికా వెళ్ళారని ఓపెన్ డోర్స్-2023 నివేదిక వెల్లడించింది. ఈ సంఖ్య అంతకుముందు సంవత్సరంకన్నా 36శాతం ఎక్కువ. అమెరికాలో సుమారు 10లక్షల మంది విదేశీ విద్యార్థులు ఉంటే, వారిలో 25శాతం భారతీయులే. 2022 చివరి నాటికి కెనడాలోని మొత్తం విదేశీ విద్యార్థుల్లో 40శాతం ఇండియన్లు ఉండగా, వారిలో 45శాతం పంజాబీ విద్యార్థులే. అయితే, 2023లో కెనడాకు వెళ్ళే భారతీయ విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. 2024లో ఈ తగ్గుదల 41శాతం వరకు ఉండవచ్చని అంచనా. ఆర్థిక, రాజకీయ కారణాలే ఇందుకు ప్రధానంగా దారితీస్తున్నట్లు విశ్లేషిస్తున్నారు. ఖలిస్థానీ తీవ్రవాది నిజ్జర్ హత్యతో ఇండియా-కెనడా సంబంధాలు ఒత్తిడికి గురయ్యాయి. భారత్ డిమాండ్‌తో చాలామంది కెనడా దౌత్య సిబ్బంది స్వదేశానికి తిరిగి వెళ్ళిపోయారు. దాంతో కెనడాకు వెళ్ళగోరే విద్యార్థులు, ఇతరుల వీసాలను పరిశీలించి పరిష్కరించే సిబ్బంది తగ్గిపోయారు. మరోవైపు ద్రవ్యోల్బణం వల్ల కెనడాలో బోధనా రుసుములు, ప్రయాణ ఖర్చులు బాగా పెరిగాయి. ఇళ్ల అద్దెలు, నిత్యావసర సరకులు, వైద్యసేవలు ఖరీదైపోయాయి. ఉద్యోగాల కొరతా పీడిస్తోంది. కెనడాలో దాదాపు 3,48,000 ఇళ్ల కొరత ఉందని అక్కడి ప్రభుత్వమే వెల్లడించింది. కెనడాలో చదవాలనుకొనే విద్యార్థులు జీవన వ్యయం కోసం బ్యాంకు ఖాతాలో జమచేయాల్సిన ధనాన్ని కెనడా సర్కారు ఆరు లక్షల రూపాయల నుంచి రూ.12లక్షలకు పెంచింది. ఇంత డబ్బు పోసినా అక్కడి కాలేజీలు, యూనివర్సిటీల్లో మౌలిక వసతులు సరిగ్గా లేవని విద్యార్థులు వాపోతున్నారు. అంతర్జాతీయ విద్యార్థుల ప్రవాహాన్ని సొమ్ము చేసుకోవడానికి కెనడాలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. కొన్నింటిని కేవలం భారతీయుల కోసమే ప్రారంభించారంటే అతిశయోక్తి కాదు! చాలా విద్యాసంస్థలకు సరైన భవనాలు, తరగతి గదులు లేవు. దాంతో కెనడా వచ్చిన విద్యార్థులకు ఆన్‌లైన్, సినీప్లెక్స్‌లలో తరగతులు నిర్వహిస్తున్నారు. ఈమాత్రం దానికి కెనడా వెళ్ళాలా అని తల్లిదండ్రులు వాపోతున్నారు. జీవన ఖర్చుల కోసం తమ పిల్లలు రోజూ గంటల తరబడి పాక్షిక ఉద్యోగాలు, దూరాభారాలకు ప్రయాణాలు చేయాల్సి వస్తోందని... దాంతో వారికి చదువుకోవడానికి తగిన సమయం ఉండటం లేదని మథనపడుతున్నారు. ఎంతో కష్టపడి చదివినా కెనడాలో సరైన ఉద్యోగాలు దొరకడంలేదని విద్యార్థులు బాధపడుతున్నారు. కెనడాలో శాశ్వత నివాస హోదా పొందినవారు సైతం ఆ దేశాన్ని వదిలి వెళ్ళిపోతున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. 1982-2017 మధ్య కెనడాకు వలస వచ్చినవారిలో 17.5శాతం దేశాన్ని విడిచి వెళ్ళిపోయారని ప్రభుత్వ సంస్థ 'స్టాటిస్టిక్స్ కెనడా' వెల్లడించింది. ఇక అమెరికా తరువాత భారతీయులను అధికంగా ఆకర్షించే దేశం బ్రిటన్‌లో కూడా పరిస్థితి విదేశీ విద్యార్థులకు ఏమాత్రం అనుకూలంగా లేదు. దాంతో యూకేకు వెళ్లటానికి భారతీయులు ప్రస్తుతం ఆసక్తి కనబర్చటం లేదు. విశ్వవిద్యాలయాలు, కళాశాలల అడ్మిషన్స్ సర్వీస్ (యూసీఏఎస్) తాజాగా విడుదల చేసిన గణాంకాల్లో ఈ విషయం వెల్లడైంది. బ్రిటన్‌కు ఉన్నత చదువుల కోసం వచ్చే అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య 0.7 శాతం పెరిగినా.. కేవలం ఇండియా, నైజీరియా నుంచి వెళ్లే విద్యార్థుల సంఖ్య మాత్రం తగ్గుముఖం పట్టిందని ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. త ఏడాదితో పోలిస్తే భారత్ నుంచి వచ్చే దరఖాస్తుల్లో 4 శాతం తగ్గుముఖం కనిపించింది. నైజీరియా నుంచి వచ్చే దరఖాస్తుల్లో 46 శాతం తగ్గుదల నమోదైంది. పోస్ట్ స్టడీ వర్క్ వీసాపై ఆంక్షలు, విద్యార్థులు తమ వెంట కుటుంబ సభ్యులను తీసుకురావడంపై ప్రభుత్వం నియంత్రణ విధించడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. మారిన పరిస్థితుల నేపథ్యంలో భారతీ య విద్యార్థులు విదేశాలకు వెళ్లి స్థిరపడాలనే ఆలోచనలను పునః ఆలోచించుకోవాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉంది.

# అపర అన్నవరం, మరో శబరి మల 'గూడెం సత్యనారాయణ స్వామి'


## నేటి నుండి బ్రహ్మోత్సవాలు



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

"శ్రీ రత్నగిరీశాయ గౌతమీ తీరవాసినే, ఆదినారాయణాయ శ్రీసత్య దేవాయ మంగళమ్", తెలంగాణ ప్రాంతంలోనే అరుదైనదై, పవిత్ర గోదావరి నదీ తీరాన గుట్టపై వెలసి, సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురికి 11కిలో మీటర్ల దూరాన మంచిర్యాల జిల్లా సరిహద్దున దండేపెల్లి మండలం గూడెం వద్ద భక్తుల పాలిటి వరదునిగా వాసి కెక్కిన సర్వజన బాంధవుడైన గూడెం రమా సహిత సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 18వ తేదీ నుండి 25వరకు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాల నిర్వహణకై దేవస్థానం వ్యవస్థాపక కుటుంబ సభ్యులు, అర్చకులు, పునరుద్ధరణ కమిటీ బాధ్యులు, కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాల నిర్వహణకై తగు ఏర్పాట్లు గావిస్తున్నారు. గోదావరి తీరాన ఒక గుట్టపై సత్యనారాయణ స్వామి, అదే ప్రాంతంలో పక్కన ఎత్తైన ప్రదేశంలో అయ్యప్ప స్వామి వెలసి, తెలంగాణలో అపర అన్నవరంగా, మరో శబరిమలైగా పేరెన్నకగన్న గూడెం గుట్ట విశేష ప్రాధాన్యత కలిగి ఉంది. ఈ దేవస్థానంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా ఫిబ్రవరి 18వ తేదీన మాఘ శుద్ధ నవమి ఆది వారం ఉదయం 11.10 గంటల నుండి నిత్యవిధి, ప్రబోధిక ఆరగింపు, తీర్థ ప్రసాద గోష్ఠి, విశ్వక్సేనారాధన, దీక్షా కంకణ ధారణ తదితర సాంప్రదాయ వేదోక్త కార్యక్రమాలతోపాటు వారం రోజులపాటు 24గంటలు అహోరా త్రాలు భజన కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. ఫిబ్రవరి 19,20 తేదీలలో దశమి, ఏకాదశులు సోమ, మంగళ వారాలలో నిత్యవిధి ప్రబోధిక ఆరగింపు, తీర్థ ప్రసాద వినియోగం, విష్ణు సహస్ర నామ పారాయణాలు, 21న ద్వాదశి బుధ వారం నాడు వాసుదేవ పుణ్యాహ వాచనం, విశ్వక్సేనారాధన, రుత్విగ్వరణం, అంకురార్పణ, ధ్వజారోహణం, వటాధివాసం, సాయంత్రం సామూ హిక కుంకుమార్చనలు, గోధూళి మహూర్తంలో స్వామివారి కళ్యాణం, 22న త్రయోదశి గురు వారం ఉదయం 8గంటల నుండి స్థాళిపాకం, పంచసూక్త హవనాలు, బలి హరణం, 23న చతుర్దశి శుక్ర వారం నవగ్రహ హోమాలు, బలిహరణాలు, 24న శని వారం వారం పౌర్ణమి సందర్భంగా నిత్య విధి హోమం, ప్రబోధిక ఆరగింపు, తీర్థ ప్రసాద వితరణలు, జయాది హోమాలు, శాంతి హోమం, మధ్యాహ్నం 1.00 గంటకు పూర్ణాహుతి, బలిహరణం, సాయంత్రం 6గం.కు స్వామి వారి సేవా ఉత్సవం, 25న పాడ్యమి ఆది వారం నాడు ఉదయా త్పూర్వం రథోత్సవం, 10గంటలకు సప్తాహ భజన సమాప్తి, రాత్రి 7గంటలకు ఏకాంతోత్సవం తదితర ముఖ్య కార్యక్రమాలను నిర్వహిస్తు న్నామని, భక్తులకు వలసిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ వివరించారు. స్వామివారి కళ్యాణంలో పాల్గొనే భక్తులు 500 రూపాయలు ఫిబ్రవరి 21లోగా చెల్లించాలని, అట్టివారికి ఉత్తరీయం 2కణుముల శేష వస్త్రములు, కళ్యాణ లడ్డూ ప్రసాదాదులు అందజేయ బడునని వివరించారు. పెద్దపెల్లి ఎంపీ వెంకటేశ్ నేత, మంచిర్యాల శాసనసభ్యుడు ప్రేమ్ సాగర్ రావు ఉత్సవ ఆహ్వానితులుగా పాల్గొంటారని, కళ్యాణంలో భాగస్వాములయ్యే భక్తులందరికి భోజన వసతి కల్పిస్తున్నామని, అన్నదానానికి దాతలకు అవకాశం కల్పిస్తు న్నామని ఈ.ఓ. శ్రీనివాస్ వివరించారు.



# ఫిబ్రవరి 18, తెలంగాణ బిల్లు ఆమోదం పొందిన దినం

## తెలంగాణ బిల్లు ఆమోదం పొందిన తీరు తెన్నులు




2014 ఫిబ్రవరి 18వ తేదీ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన రోజు. హోం మంత్రి సుశీల్ కుమార్ షిండే ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్ట బోతున్నారని ఉదయాన్నే ఎంపీలకు, మీడియాకు స్పష్టమైన అవగాహన ఉంది. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచే పార్లమెంటు ఆవరణ ఉత్కంఠ భరితంగా మారింది.తెలంగాణ ఏర్పాటు అంశం క్షణ క్షణానికి టెన్షన్ పెంచుతోంది. నిముష నిమిషానికీ ఆందోళన అధికం అవుతోంది. ఊహించని ఒక మలుపు తిరుగుతోంది. తెలంగాణ ప్రాంత ఎంపీలు ఆ రోజు తాడో పేడో తేల్చుకోవాలని, ఎలాగైనా తెలంగాణను సాధించుకోవాలన్న పట్టుదలతో ఉన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందకుండా ఎలాగైనా అడ్డుకుంటామని ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఎంపీలంతా అప్పటికే పలు వేదికల ద్వారా ప్రకటించు కున్నారు. ఉత్కంఠ వాతావరణంలో ఉదయం 11 గంటలకు సభ ప్రారంభమైంది. కేంద్ర మంత్రులుగా ఉన్న చిరంజీవి, పురంధేశ్వరి, కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డిలతో పాటు ఎంపీలు కనుమూరి బాపిరాజు, హర్షకుమార్ తదితరులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళి తమ నిరసన తెలిపారు. తప్పని స్థితిలో స్పీకర్ మీరాకుమార్ సభను 12 గంటలకు వాయిదా వేశారు. ఈలోగా ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్‌తో కేంద్ర మంత్రి కావూరు సాంబశివరావు చర్చలు జరిపారు. అప్పటికే తెలంగాణ బిల్లుకు బీజేపీ పలు సవరణలను ప్రతిపాదించింది. అయితే, అవి రాజకీయ లబ్ధి కోసం చేసిన సవరణలని, వాటిని పరిగణనలోకి తీసుకోవాల్సిన పనిలేదని హోం శాఖ సహాయ మంత్రి ఆర్పీ సింగ్ విలేకరులతో అన్నారు. తెలంగాణ బిల్లు నిలిచి పోతుందనే భావన అప్పటికి ప్రబలమవుతోంది. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యుపీఏ 2 ప్రభుత్వానికి అవే ఆఖరి పార్లమెంటు సమావేశాలు. ఆ సమావేశాలు మరో మూడు రోజుల్లో ముగిసి పోనున్నాయి. లోక్‌సభ లోను, ఆ తర్వాత రాజ్యసభ లోనూ తెలంగాణ బిల్లు ఆమోదం పొందాల్సి ఉంది.తెలంగాణ బిల్లును సభలో ప్రవేశపెట్టాలంటే.. నిబంధనల ప్రకారం దాని కంటే ముందు ఆంధ్రా ఎంపీలు ప్రభుత్వంపై ఇచ్చిన అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్ పరిష్కరించాల్సి ఉంటుంది. తెలంగాణ విషయంలో అప్పటి వరకూ ప్రభుత్వం వ్యవహరించిన తీరు, ఆ రోజు సభలో జరుగుతున్న పరిణామాలను గమనించిన లాల్ కృష్ణ అద్వానీ బీజేపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలోనే ఉండి పోయారు.ఆరోజు సభ వాతావరణాన్ని బట్టి తెలంగాణ బిల్లు ఆమోదం పొందదని అద్వానీ భావించారని అందరూ అనుకున్నారు. 15వ లోక్‌సభకు అవే చివరి సమావేశాలు, అవీ మూడు రోజుల్లో ముగిసి పోనున్న సమయంలో రాష్ట్ర విభజన వంటి బిల్లుల్ని లోక్‌సభ ఆమోదించదని అద్వానీ అభిప్రాయ పడడం అత్యంత సహజం. అయితే తనను కలిసిన తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సుష్మా స్వరాజ్ 'ఎవరేమనుకున్నా సరే.. నేను తెలంగాణకు మద్దతు ఇస్తాను' అని ఆమె హామీ ఇచ్చారు.అయితే, 'మీ కమల్‌నాథ్ (పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి) అటూ.. ఇటూగా ఉన్నారు. చూసుకోండి' అని ఆమె ఎంపీ లకు తెలిపిన సందర్భంలో.. . జైపాల్ రెడ్డిని వెంటబెట్టుకుని వారు స్పీకర్ కార్యాలయానికి వెళ్లగా, అక్కడికి సుష్మా స్వరాజ్‌ను కూడా పిలిపించారు.తెలంగాణ ఏర్పాటుపై మీకు చిత్తశుద్ధి లేదంటే మీకు చిత్తశుద్ధి లేదంటూ ఇరువర్గాలు పరస్పరం ఆరోపించు కున్నాయి. సుష్మా స్వరాజ్ మాత్రం . 'మీరు బిల్లు పెట్టండి. మేం సహకరిస్తాం' అని స్పష్టంగా చెప్పారు. దీంతో జైపాల్ రెడ్డి స్పందిస్తూ.. స్పీకర్ స్థానానికి ముందు భాగంలో ఎంపీలు నిలబడి ఆందోళనలు చేస్తుంటే తెలంగాణ బిల్లును ఎలా ఆమోదిస్తారు? (నిబంధనలు అంగీకరిస్తాయా?) అని అడిగారు. ఎందుకంటే.. తెలంగాణ బిల్లు ఆమోదానికి సభలో మూడింట రెండు వంతుల మెజార్టీ అవసరం. దీనికి ఓటింగ్ కూడా జరపాల్సి ఉంటుంది. సెక్రటరీ జనరల్ నిబంధనలు వివరిస్తూ..367 -3 నిబంధన ప్రకారం డివిజన్ లేకుండా "హెడ్ కౌంట్"తో బిల్లును ఆమోదించ వచ్చని చెప్పగా స్పీకర్ పాత రికార్డులను పరిశీలించారు. సభకు నిరాటంకంగా అంతరాయాలు కలుగుతున్నప్పుడు, అధికార, ప్రతిపక్ష పార్టీలు అంగీకరిస్తే హెడ్ కౌంట్ (ఎంపీలను నిలబెట్టి, లెక్కించడం) సరిపోతుందని తేల్చి చెప్పారు. దీంతో సుష్మా స్వరాజ్ నిర్ణయం కీలకమైంది. ఆమె అంగీకరిస్తేనే స్పీకర్ మీరాకుమార్ హెడ్ కౌంట్ పద్ధతికి ఒప్పుకునే అవకాశం ఉంది. సుష్మా స్వరాజ్ దానికి అంగీకరించారు. 'మీరు బిల్లు పెట్టండి. నేను లేచి నిలబడి మాట్లాడతాను. తర్వాత హోం మంత్రిని ఒక్కొక్క క్లాజు చదువుకుంటూ వెళ్లమనండి. అలాగే ఓటింగ్ కూడా పెట్టండి' అని సూచించారు. దీనికి అంతా అంగీకరించారు".నిజానికి అప్పటికి బీజేపీలో తెలంగాణ ఏర్పాటును అంతర్గతంగా వ్యతిరేకిస్తున్న వర్గం కూడా ఉంది. అయితే, నిజానికి బిల్లును పెట్టడానికంటే ముందే సోనియాగాంధీ... ప్రధాని మన్మోహన్ నివాసంలో అద్వానీ, సుష్మా స్వరాజ్‌లను లంచ్‌కు పిలిచి, తెలంగాణకు సహకరించాలని కోరారు. సుష్మా స్వరాజ్ పలుమార్లు పార్లమెంటు లోపల, బయట తెలంగాణకు మద్దతు ఇస్తామని హామీలు ఇచ్చారు. ఆ హామీలకు కట్టుబడి ఉండాలని, మాట తప్పకూడదన్న ఒకే ఒక విచక్షణతో తెలంగాణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడంలో ఆమె కీలకపాత్ర పోషించారు. లోక్‌సభలో తెలంగాణ బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష నాయకురాలి హోదాలో సుష్మా స్వరాజ్ ప్రసంగించగా, కాంగ్రెస్ పార్టీ తరపున జైపాల్ రెడ్డి ప్రసంగించారు. బిల్లును ప్రవేశపెట్టిన హోం మంత్రి సుశీల్ కుమార్ షిండేతో కలిపి చర్చలో ప్రసంగించింది మొత్తం ముగ్గురు మాత్రమే కావడం గమనార్హం.



బిల్లుపై ఓటింగ్ జరిగేప్పుడు హెడ్ కౌంట్ పద్ధతిని పాటించాలని స్పీకరే నిర్ణయం తీసుకున్నారని, దాన్ని తాము అంగీకరించామని బిల్లు ఆమోదం పొందిన తర్వాత పార్లమెంటు భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో సుష్మా స్వరాజ్ వివరించారు. అలా ఈ క్రమంలో 2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభలో, ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందింది.తెలంగాణ బిల్లు ఆమోదం కోసం సంపూర్ణ మద్దతును ఇస్తామని హామీ ఇచ్చి, ఆచరించి ఆమోదం పొందింప చేసినందుకే సుష్మా స్వరాజ్ ను తెలంగాణ చిన్నమ్మగా తెలంగాణ ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

## అంతరిక్ష రంగంలో ఇస్రో మరోచరిత్ర

### ఇన్సాట్-3 డీఎస్ ఉపగ్రహం ప్రయోగం సక్సెస్

శ్రీహరికోట,ఫిబ్రవరి17 : భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. శనివారం వాతావరణ ఉపగ్రహమైన ఇన్ శాట్-3డీఎస్ ను మోసుకెళ్లే జీఎస్ఎల్వీ-ఎఫ్ 14 ఉపగ్రహ వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. తిరుపతి జిల్లాలోని శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి శనివారం సాయంత్ర ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించారు. గతంలో ప్రయోగించిన ఇన్ శాట్-3డీ, ఇన్ శాట్-3డీఆర్ ఉపగ్రహాలకు కొనసాగింపుగానే ఈ ఇన్ శాట్-3డీఎస్ ని పంపుతున్నట్లు ఇస్రో వెల్లడించింది. శనివారం మరో సరికొత్త ప్రయోగానికి ఇస్రో శ్రీకారం చుట్టింది. ఇప్పటికే చంద్రయాన్ సిరీస్ లో ప్రయోగం చేసి.. చివరకు విజయం సాధించిన సంగతి తెలిసిందే. అలాగే సూర్యుడిపై కూడా ప్రయోగం చేసింది. అలానే తరచూ వివిధ పరిశోధనల నిమిత్తం ఇస్రో ఉపగ్రహాల ప్రయోగిస్తుంది. అలానే విదేశాలకు చెందిన ఉపగ్రహాలను కూడా మన ఇస్రో సంస్థ విజయవంతంగా ప్రయోగించింది. ఇప్పటికే విపత్తులు, వాతావరణంలో జరిగే మార్పులు, సముద్రంపై పరిశోధనలు చేసేందుకు ఇన్ శాట్ సిరీస్ లో ఉపగ్రహాలను పంపింది. తాజాగా ఇన్ శాట్-3డీఎస్ అనే మరో ఉపగ్రహాన్ని నింగిలోకి పంపింది. జీఎస్ఎల్వీ-ఎఫ్14 వాహన నౌక ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు. వాతావరణం మెరుగుపర్చడానికి, భూమి, సముద్రం ఉపరితలాలను పర్యవేక్షించడానికి రూపొందించారు.ఇన్ శాట్-3డీఎస్ సుమారు 2,275 కిలోల బరువు ఉంటుంది. ఇందులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పేలోడ్లు ఉన్నాయి. ఈ పేలోడ్లు వాతావరణ అంచనా, విపత్తు హెచ్చరికలు, భూమి, సముద్ర ఉపరితలాలపై పరిశోధన చేసి..సమాచారాన్ని పంపించనుంది. ప్రస్తుతం కక్ష్యలోని ఇన్ శాట్-3డీ, ఇన్ శాట్-3డీఆర్ ఉపగ్రహాలతో కలిసి ఇది పనిచేయనుంది. శనివారం సాయంత్రం 5.30 గంటలకు ఈ ఉపగ్రహ ప్రయోగాన్ని ఇస్రో చేపట్టింది. ఈ ప్రయోగం మొదలైన 20 నిమిషాల తరువాత జియో సింక్రనస్ ట్రాన్స్ ఫర్ ఆర్బిట్ లో శాటి లైట్ ను ప్రవేశ పెడతారు. అనంతరం దశల వారీగా రెండు రోజుల పాటు కక్ష్యను మారుస్తారు. కాగా ఇస్రో చేపట్టిన ఇన్సాట్-3 డీఎస్ ఉపగ్రహాన్ని ప్రయోగం విజయవంతం అయిన సందర్భంగ కేంద్రమంత్రి జితేంద్రసింగ్ ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోది ప్రోత్సాహంతోనే ఇస్రో వరుస విజయాలు సాధిస్తోంది అన్నారు. భారత శాస్త్రవేత్తలు ప్రతిభ, సామర్థ్యం పనిచేస్తున్నారని కొనియాడారు.

## విశ్వాస పరీక్షలో గెలిచిన కేజ్రీవాల్


న్యూఢిల్లీ,ఫిబ్రవరి17 : ఢిల్లీ ముఖ్యమంత్రి ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ విశ్వాస పరీక్షలో గెలుపొందారు. ప్రభుత్వంపై అసెంబ్లీలో విశ్వాస తీర్మానాన్ని ఆయన స్వయంగా ప్రవేశపెట్టగా.. నేడు దానికి సంబందించి అసెంబ్లీలో చర్చ జరిగింది. ఓటింగ్ సందర్భంగా 64 మంది ఆప్ ఎమ్మెల్యేలలో 54మంది సభకు హాజరయ్యారు. అనంతరం జరిగిన ఓటింగ్‌లో మెజరటీ ఓటుతో కేజ్రీవాల్ సభా విశ్వాసం పొందారు. దీనికి ముందు చర్చలో కేజ్రీవాల్ మాట్లాడుతూ.. సభలో తమ పార్టీకి మెజారిటీ ఉందన్నారు. తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి, ప్రభుత్వాన్ని కూల్చాలని బీజేపీ ప్రయత్నిస్తుండటంతో విశ్వాస తీర్మానానికి వెళ్లామని తెలిపారు. బీజేపీ ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో గెలిచినా 2029 ఎన్నికల్లో బీజేపీని నుంచి దేశానికి తమ పార్టీ విముక్తి కల్పిస్తుందని సవాలు చేశారు. ఆప్ ఎమ్మెల్యేలు ఎవరూ ఫిరాయింపులకు పాల్పడలేదని, ఇద్దరు ఎమ్మెల్యేలు జైలులో ఉన్నారని, కొందరికి ఆరోగ్యం బాగోలేదని, మరికొందరు ఢిల్లీలో లేరని చెప్పారు. అరెస్టుల ద్వారా ఆప్‌కు చరమగీతం పాడాలని బీజేపీ ఆలోచనగా ఉందని ఆరోపించారు. కేజ్రీవాల్ అరెస్టయితే పార్టీ కుప్పకూ లుతుందని వారి అంచనాగా ఉందని, కేజ్రీవాల్‌ను అరెస్టు చేయవచ్చునేమో కానీ కేజ్రీవాల్ ఐడియాలజీని ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. ఎవరైనా బీజేపీ ఒత్తిడికి లోనై ఆ పార్టీలో చేరితే వారు అవినీతిపరులే అని, ఆ ఒత్తిడి ఎదుర్కొన్న వారే నిజాయతీపరులని కేజ్రీవాల్ అన్నారు. గుజరాత్‌లో 30 ఏళ్లుగా బీజేపీ అధికారంలో ఉంది. మధ్యప్రదేశ్‌లో 15 ఏళ్లు, యూపీలో 10 ఏళ్లుగా కమలం పార్టీ ప్రభుత్వం నడుస్తోందని, ముందు ఈ రాష్ట్రాల్లో 24 గంటల విద్యుత్ అందించాలని సవాలు చేశారు. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వం ఇవన్నీ చేసిందని కేజ్రీవాల్ అన్నారు. బీజేపీ మేం రాముడి భక్తులమని చెప్తోందే కానీ ఢిల్లీ ఆసుపత్రుల్లో పేదలకు మందులు నిలిపివేశారని మండి పడ్డారు.'అయినా మీ శత్రుత్వం నాతో. ఢిల్లీ ప్రజల్ని ఎందుకు లాగుతారు?నాహృదయం ద్రవించిపోతోంది' అంటూ కేజ్రీవాల్ ఉద్వేగంగా మాట్లాడారు. మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ఆరోసారి ఈడీ సమన్లు జారీ చేసిన నేపథ్యంలో ఆయన ఈ తీర్మానం ప్రవేశపెట్టడం గమనార్హం. ఈడీ చేసిన ఫిర్యాదుపై ఇటీవల న్యాయస్థానం సమన్లు జారీ చేసింది.

prajamantalau daily pages (18-02-24)_times of varha main (13-2).qxd 2/18/2024 1:37 AM Page 4



# కాంగ్రెస్‌తోనే కనీస మద్దతు ధర కల్పన సాధ్యం

- మద్దతు ధర కల్పించేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది
- ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



జగిత్యాల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):

రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడం కాంగ్రెసుతోనే సాధ్యమని మాజీమంత్రి, కాంగ్రెసు సీనియర్ నాయకులు, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం సారంగాపూర్ పాక్స్ చైర్మన్ నర్సింహ రెడ్డి, లక్ష్మీదేవి పల్లి ఎంపిటీసీ మమత తో పాటు మరో 50 మంది, లచ్చక్క పేట గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్ష,ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్థి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ లో చేరిన వారికి హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతున్నానని చెప్పారు. సారంగాపూర్ ను ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కొండ్ర మల్ల రెడ్డి కృషి చేశారని గుర్తు చేశారు. సారంగాపూర్, బీర్పూర్ మండలాలకు సాగు నీరు, తాగునీరు సమకుర్చుతామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. యూపీఏ పాలనలో రైతాంగాన్ని రుణ విముక్తులను చేసెందుకు ఏక మొత్తంగా లక్ష రుణ మాఫీ చేశామని జీవన్ రెడ్డి గుర్తు చేశారు. నిరుపేద వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించేందుకు జాతీయ ఉపాధి హామీ పథకం అమలు చేశామని అన్నారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు ఉపాధి హామీ పథకం ఆధారం అయిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాబోయే కాలంలో 2 లక్షల రుణ మాఫీ చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. ఇప్పటికే మహిళకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రు.500 లకే సిలిండర్ గ్యాస్, ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల మంజూరు చేసేందుకు కాంగ్రెస్ సంకల్పించి, ఆ దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల వ్యయాన్ని పరిగణలోకి తీసుకొని కనీస మద్దతు ధర కల్పించినా, చట్టబద్ధత కల్పించక పోవడంతో, మద్దతు ధర పొందలేకపోవడంతో రాజకీయాలకు అతీతంగా రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్యమిస్తున్నారని అన్నారు. కనీస మద్దతు ధర కల్పించడం, మద్దతు ధరకు చట్ట బద్ధత కల్పించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భరోసానిచ్చారు.

# కరీంనగర్‌లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

చిగురుమామిడి ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):



కెసిఆర్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని నగరంలోని గర్ల్స్ కాలేజ్ పక్కన ఉన్నటువంటి అనాధ పిల్లల స్కూల్‌లో నగర మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఆధ్వర్యంలో ఉన్న విద్యార్థులకు బూట్లు సాక్సులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ పద్నాలుగు సంవత్సరాలు ఉద్యమకారుడిగా, పది సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రాంతానికి ఎనలేని కృషి చేసిన కెసిఆర్ గారి జన్మదిన సందర్భంగా పిల్లలకు ఉపయోగపడే బూట్లు సాక్సులను పంపిణీ చేసి పిల్లలకు అందించడం జరిగింది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా పని చేసిన పది సంవత్సరాలపాటు రాష్ట్ర ప్రజలకు ఏది అవసరమో తెలుసుకొని మరి సేవ చేసిన మహనీయుడు కేసీఆర్ వారి డెబ్బైవ పుట్టినరోజు సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరుస్తూ వారు ఇలాంటి జన్మదిన మహోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని, భగవంతుడు వారికి ఆయురారోగ్యాలను, అష్ట ఐశ్వర్యాలను, సంపూర్ణ ఆయుష్షును ఇవ్వాలని కోరుకోవడం జరిగింది. రానున్న రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే విధంగా శక్తిని ప్రసాదించాలని కెసిఆర్ ద్వారానే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష తెలంగాణ ప్రజలకు కేసిఆర్ గారి అవసరం ఎల్లప్పుడూ ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, మైకేల్ శ్రీనివాస్, ఎస్. కే. యూసుఫ్, పెండ్యాల మహేష్, కింసారం తిరుపతి, కొత్తకొండ శ్రవణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయనేతకు జన్మదిన శుభాకాంక్షలు



ఎల్కతుర్తి ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ఎంపీపీ మేకల స్వప్న ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు 70.వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి శుభాకాంక్షలు తెలిపిన ఎల్కతుర్తి మండల నాయకులు, కార్యకర్తలు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ మాట్లాడుతూ.... చంద్రశేఖర్ రావు రాష్ట్ర సాధన కోసం శాంతియుతంగా అనేక ఉద్యమాలతో ఢిల్లీ నాయకుల వెన్నులో వణుకు పుట్టించి ప్రాణాలకు తెగించి నిరాహార దీక్ష చేపట్టి సబ్బండవర్గల ప్రజలను సమాయత్తం చేసి ప్రజలతో మమేకమై పోరాడి తెలంగాణ సాధించిన నాయకుడు అని అన్నారు ఎంతోమంది తెలంగాణ ఉద్యమంలో అమరులు అయ్యారని తెలిపారు సాధించిన తెలంగాణను రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి అయి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలో ఏ రాష్ట్రంలో అమలులో లేని అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు అందించి తెలంగాణ బాపుగా పేరు పొందారు అని అన్నారు తెలంగాణ ముద్దుబిడ్డ. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్.వైస్ ఎంపీపీ తంగెడ నగేష్. ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు సర్పంచుల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్, ఒడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, మండల సీనియర్ నాయకులు పిట్టల మహేందర్, దేవేందర్రావు, సూరయ్య, రవీందర్, వెంకటేష్ యాదవ్ అల్లకొండ రాజు ఎల్కతుర్తి అధ్యక్షులు జంగం రాజు, అంబాల రాజ్ కుమార్ యూత్ నాయకులు రంజిత్ కుమార్ కృష్ణ సాయి కార్తీ, సాంబరాజు, స్వామి, శ్రీపతిరావు, నవీన్ రావు, నరేష్, అనిల్, మహిళ ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

ఎల్కతుర్తి ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):



పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్. ఎల్కతుర్తి మండలంలోని కోతులను గ్రామంలో శనివారం రోజున ఎర్రోళ్ల సదానందం దేవేందర్ తండ్రి మొండయ్య మరణించడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ వారి భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఇటీవలే ఎల్కతుర్తిలో బుచ్చయ్య మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ ఎల్కతుర్తి మండలంలోని ప్రతి ఒక్క పేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎటువంటి కష్టం వచ్చినా ఎల్లవేళలా సంప్రదించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, మాజీ మండల అధ్యక్షులు ఎర్రోళ్ల జగన్, మాజీ యూత్ అధ్యక్షులు అంబాల స్వామి, బాబురావు ఎర్రోళ్ల రమేష్, అంబాల జగన్, న్యాయవాదులు మాట్ల రాజయ్య, అంబాల మధు మాటూరి కిషన్ అంబాల రాజు, అంబాల యాకూబ్, అంబాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈతవనం దగ్ధం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలి

రాయికల్ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):



రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామ శివారులో ప్రస్తుతం గీస్తున్న ఈత వనాన్ని రాయికల్‌కు చెందిన ఓ వ్యక్తి కావాలనే నిప్పంటించి దగ్ధం కావటానికి కారకుడు అయ్యారని మైతాపూర్ గ్రామ గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు జగిత్యాల ఎక్సయిజ్ సి ఐ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు బత్తి మహేష్ మాట్లాడుతూ.... గ్రామానికి చెందిన వ్యక్తి భూమిలో ఉన్న ఈతవనాన్ని గీస్తూ జీవనోపాధి పొందుతున్నామని గత మూడు రోజుల క్రితం రాయికల్ కు చెందిన బైరి రాజశేఖర్ అకారణంగా ఈతవనాన్ని దగ్ధం చేయడంతో పాటు గత 3 రోజుల క్రితం నిచ్చెనలు, ఈత కుండలను ధ్వంసం చేశాడని చట్టప్రకారం అతనిపై చర్యలు తీసుకుంటూ తమకు న్యాయం చేయాలని కోరారు.

## ధర్మకర్త మండలి సభ్యుడిగా స్వర్గం మల్లేశం నియామకం

చిగురుమామిడి ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):



కరీంనగర్ జిల్లా పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ అధ్యక్షుడు స్వర్గం మల్లేశం బాసర లోని ప్రముఖ పుణ్యక్షేత్రం సరస్వతీదేవి ఆలయం వద్ద నిర్మిస్తున్న అఖిల భారత భక్త మార్కండేయ నిత్యాన్న సత్రం ధర్మకర్త మండలి సభ్యుడిగా శనివారం ఏకగ్రీవంగా నియామకమయ్యారు. మల్లేశం జిల్లాలో పద్మశాలి సంఘం బలోపేతం కోసం, పోపా, సంక్షేమ ట్రస్ట్ కోసం నిరంతరం కృషి చేస్తున్నారు వీరి నియామకం పట్ల జిల్లా పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు వాసాల రమేష్, అధ్యక్షులు మెతుకు సత్యం, ప్రధాన కార్యదర్శి వొల్లాల కృష్ణహరి, సంక్షేమ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి అల్ప భద్రయ్య, కోశాధికారి దూడం శ్రీనివాస్, జిల్లా ప్రచార కార్యదర్శి మార్త ప్రకాష్, పట్టణ అధ్యక్షులు గడ్డం శ్రీరాములు, పోపా అధ్యక్షుడు పోలు సత్యనారాయణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్సైని సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

మల్లాపూర్ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):



నూతనంగా బదిలీ పైమల్లాపూర్ మండల్ ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పబ్బ కిరణ్ కుమార్ గౌడ్ ని సన్మానించిన మండల యూత్ కాంగ్రెస్ నాయకులు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోతు శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి బాల్సని ప్రణయ్ గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నాగార్జున్ రెడ్డి, యువజన నాయకులు మైస రఘు, రాజు గౌడ్, వంశీ, శ్రీను, శేఖర్, శ్రీకాంత్, బాలాజీ, అమృత్ రాజ్, రాజేందర్, నిఖిల్ నాయక్, కనుక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

వేలేర్ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):



వేలేరు మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో బి.ఆర్.ఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శనివారం బి.ఆర్.ఎస్. పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70 వ జన్మదినం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాయిత మాధవరెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు బైరి శ్రీనివాస్, కూడా డైరెక్టర్ బిల్లా యాదగిరి, భూపతి రాజు,మండల నాయకులు జోగు ప్రసాద్, కేదారి, సొంపెల్లి రమేష్, కోడూరి రవి, చంద్రమొగిలి, వెంకటస్వామి, పిండి అనుదీప్, బొచ్చు శ్రావణ్, మైపాల్, పైడయ్య పాల్గొన్నారు.

## దేవస్థానానికి గుజ్జుల రాంగోపాల్ రెడ్డి ఆర్థిక సాయం



వేలేరు ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):

వేలేర్ మండలం పిచర సమ్మక్క సారలమ్మ దేవస్థానానికి బోర్ కి మోటార్ను పైపులు కావాలని దేవస్థానం చైర్మన్ మహేందర్ డైరెక్టర్లు రామ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే నా వంతు సాయం చేస్తానని 36,400. రూపాయల విలువ చేసే 1 హెచ్.పి. టెక్స్మో మోటార్ మరియు పైపు, స్టార్టర్, కేబుల్ వైర్ స్పాన్సర్ చేసిన ఎ.ఎం.సి. మాజీ వైస్ చైర్మన్ గుజ్జుల రాంగోపాల్ రెడ్డి. రాంగోపాల్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన నిర్వహణ కమిటీ మరియు గ్రామ ప్రజలు.

## కండ్లపల్లిలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

జగిత్యాల ఫిబ్రవరి 17( ప్రజామంటలు):



జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తో కలిసి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో కండ్లపల్లి సర్పంచ్ చంద రజిత శేఖర్ రావు, ఇంచార్జ్ ఎంపీపీ రాజేంద్రప్రసాద్, అంబేద్కర్ కమిటీ సభ్యులు మల్యాల నర్సయ్య, గగ్గేర్ల నర్సయ్య, కొత్తూరు లక్ష్మీనారాయణ, దొనకొండ నరేష్, బొమ్మన చిన్న గంగారం, మొగిలి, హరీష్, నరేష్, మనోజ్, రంజిత్, ప్రవీణ్, అచిత్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు

రాయికల్ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):




జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికల్ పట్టణంలో భౌతిక మరియు జీవశాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో బొద్దుపల్లి రక్షిత (భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల) మొదటి స్థానంలో నిలిచింది. ఏ దీక్షాయిని (రాయికల్ కస్తూర్బా పాఠశాల) ద్వితీయ స్థానంలో నిలిచింది. ఎంపికైన ఇద్దరు విద్యార్థులు ఈనెల 20వ తేదీన జగిత్యాలలో జరిగే జిల్లా స్థాయిపోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సైన్స్ ఉపాధ్యాయులు పొన్నం రమేష్, గాజింగి రాజేశం, కలవకోట కార్తీక్, పద్మ విజయకుమార్, రాజేందర్, రమేష్, రత్నాకర్, ఉమారాణి మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



రాయికల్ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):

కౌన్సిలర్ తురుగ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మన తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ సాధించిన ఉద్యమ నాయకుడు చంద్రశేఖర రావు ను తెలంగాణ ప్రజలు ఎన్నడు మర్చిపోరు ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆ దేవుడిని కోరుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో 5 వ వార్డు కౌన్సిలర్ వల్లకొండ మహేష్, బిఆర్ఎస్ నాయకులు పటేల్ శివ, రావిన్, వంశీకృష్ణ, సూర్య, వినోద్, శివ, రవితేజ, ఇతరులు పాల్గొన్నారు.

6 ఆదివారం-18 ఫిబ్రవరి-2024 ప్రజా మంటలు

# మత్తులో చిత్తవుతున్న పల్లెలు

- గంజాయికి బానిసలుగా మారుతున్న యువత, విద్యార్థులు
- చెట్ల పొదలు, శిథిల భవనాలు అడ్డ
- ఆరోగ్యం పాడవుతుందని వైద్యుల హెచ్చరిక



రాయికల్ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):

ఇన్నాళ్లు పట్టణాలకే పరిమితమైన మత్తు పదార్థాలు వాడకం ఇప్పుడు పల్లెలు తండాలకు విస్తరిస్తుంది. చదువుకున్నోళ్లు చదువురాని వాళ్ళు అనే తేడా లేకుండా చాలామంది జులాయిలు గంజాయి మోజులో పడుతున్నారు. యువత మత్తులో తూగుతూ ప్రాణాలు మీదికి తెచ్చుకుంటుంది మత్తులో రోడ్డు ప్రమాదాలకు గురవుతుంది ఎదుటి వ్యక్తుల ప్రాణాలు తీసేందుకు కూడా వెనకాడడం లేదు. విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు జరుగుతున్న పోలీసులు పెద్దగా దృష్టి సాధించలేదని విమర్శలు ఉన్నాయి. రాయికల్ మున్సిపాలిటీ లోని గ్రామాలలో తండాల్లో యువత విద్యార్థులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారు. కొంతమంది అక్రమార్కులు యువతకు గంజాయి అలవాటు చేసి ఏదేచ్ఛగా విక్రయాలు జరుపుతున్నారు యువతే కాకుండా పాఠశాల విద్యార్థుల సైతం మత్తు బారిన పడుతున్నారు గ్రామ శివారులో శిథిలా భవనాల్లో చెట్ల పొదల్లో గంజాయి తాగేందుకు వేదికలుగా మార్చుకుంటున్నారు. పోలీసులు ఎక్సైజ్ పోలీసులు దృష్టి సారించి గంజాయి విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో విస్తరిస్తున్న గంజాయి వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోతుంది పోలీసుల నిఘ తగ్గడంతో గంజాయి విక్రయాలు జోరుగా సాగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. గంజాయి అనర్థాల గురించి యువకులు విద్యార్థులకు అవగాహన కల్పించకపోవడంతో వారు మత్తుకు బానిసలు అవుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు గ్రామాల్లో నిఘబెట్టి గంజాయి విక్రయాలను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### చర్యలు తీసుకుంటాం : రాయికల్ ఎస్సై అజయ్



గ్రామాల్లో పారిశ్రామిక వాడల్లో ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నాం అక్రమంగా గంజాయి విక్రయించిన సేవించిన కఠిన చర్యలు తప్పవు యువకులు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం. యువత గంజాయికి అలవాటు పడి తమ భవిష్యత్తును పాడు చేసుకోవద్దు గంజాయి విక్రయిస్తున్న సేవిస్తున్న వెంటనే సమాచారం అందించాలి

### ఆరోగ్యం పాడు చేసుకోవద్దు : రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవి



గంజాయి వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి ఇది ఆరోగ్యానికి ఎంతో హాని చేస్తుంది. దీన్ని తీసుకున్నప్పుడు టిహెచ్ సి (టెట్రా హైడ్రో కాన బినోల్) రక్తంలో కలిసి మెదడుకు చేరడంతో వెంటనే మత్తు ఎక్కి దాదాపు మూడు గంటల పాటు ఏం జరుగుతుందో మనమేం చేస్తున్నాము తెలియని పరిస్థితి ఉంటుంది. ఎక్కువ తీసుకుంటే మతిస్థిమితం కూడా కోల్పోయే అవకాశం ఉంది. గంజాయి తీసుకున్న వ్యక్తి శారీరక మానసికంగా బలహీనమవుతాడని రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవి అన్నారు.

## కొండగట్టు కు విచ్చేసిన టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు స్వాగతం తెలిపిన జగిత్యాల టీఎన్జీవోలు



కొండగట్టు ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):

టిఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ కుటుంబ సమేతంగా దైవ దర్శనం నిమిత్తం కొండగట్టు కు విచ్చేసిన సందర్భంగా టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్ మరియు జిల్లా కార్యదర్శి నాగేందర్ రెడ్డి వారికి స్వాగతం తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ నిన్న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా టీఎన్జీవో ఉద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం పియఫ్ఆర్డీఏ బిల్లు ను సవరించి సిపిఎస్ ను రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని, ఆదాయ పన్ను పరిమితిని పది లక్షలు రూపాయలకు పెంచాలని కోరినారు అలాగే రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారంగా ఉద్యోగులకు సంబంధించిన ప్రధాన సమస్య అయిన సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు, పెండింగ్ డిఏలు మంజూరు, పిఆర్సి అమలు మరియు పెండింగ్ బిల్లుల మంజూరు వంటి అంశాలు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నైతృత్వంలో వీలైనంత తొందరగా సమస్యలన్నీ పరిష్కారంచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఈ విషయంలో టిఎన్జీవో సంఘం ఉద్యోగులకు ఎప్పుడు అండగా ఉంటుందని రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ తెలిపారు. వారి వెంట రవిందర్, మధుకర్, రాజేష్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రతిభ ఉంటే చాలు

### ప్రతిభ కు అడ్డురాని పేదరికం
### పేదరికం జయించి ప్రభుత్వ ఉద్యోగం
### గురుకుల కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా కలుకూరి సునీత నియామకం
### అభినందనలు తెలిపిన గ్రామస్తులు, మిత్రులు

చిగురుమామిడి ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):



ప్రతిభ ఉంటే చాలు, పేదరికం అడ్డు లేకుండా ఏదైనా సాధించవచ్చని చాటిచెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, లక్ష్మాపురం గ్రామానికి చెందిన కలుకూరి సునీత గురుకుల కళాశాలలో పిజికల్ డైరెక్టర్ గా ఉద్యోగం సాధించారు. తల్లి తండ్రులు రోజు వారి కూలీలు, కటిక పేదరికం, రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబ పరిస్థితి, కాయకష్టం చేసి కూతురును చదివించారు. అలాగే తన భర్త మధు కూడా తనకు సాయం చేశారనీ చెప్పారు. పేదరికంలో పుట్టి, చదవడానికి అవకాశమే లేని పరిస్థితుల మధ్యన విద్యాబ్యాసం మొత్తం ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో చదివి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో డిగ్రీ పూర్తి చేసుకొని, విశ్వవిఖ్యాతి పేరుగాంచిన ఉస్మానియా విశ్వవిద్యాలయం లో పేజీ మొదటి స్థానంలో పూర్తి చేశారు. పోటీ ప్రపంచాన్ని తట్టుకొని, ఒక పక్క పేదరికం, మరో పక్కన కుటుంబాన్ని, చంటిబిడ్డను పోషిస్తూ, పార్ట్ టైం ఉద్యోగాలు చేసుకుంటూ కుటుంబానికి భారం కాకుండా తనకు తానే ఒక ప్రేరణగా పేదరికాన్ని ఎదుర్కొని చదువుకు పేదరికం అడ్డుకాదని, ప్రతిభ ఉంటే చాలు అని నిరూపించారు. అలాంటి వ్యక్తి గురుకుల కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా నియామక పత్రం అందుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, సునీత కి గ్రామస్తులు, మిత్రులు అభినందనలు తెలియజేశారు.

## మిషన్ భగీరథ పైపుల రిపేరు పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

మెట్ పల్లి ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):



మెట్ పల్లి పట్టణ పెద్ద చెరువు దగ్గర మిషన్ భగీరథ పైపుల రిపేరు పనులను మెట్పల్లి పట్టణ ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. త్వరగా మరమ్మత్తులు చేసి పట్టణ గ్రామీణ ప్రజలకు మిషన్ భగీరథ నీరు త్వరగా అందించాలని అధికారులను కోరారు . త్వరగా రిపేర్ పూర్తి చేస్తామని వారికి మిషన్ భగీరథ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జట్టిలింగం మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, ముఖి, షేక్ మొహమ్మద్, ఆడేపు రమణ, గాజ రాజారెడ్డి, అరుణ్, సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పుట్టిన రోజు వేడుకలు జరిపిన బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల పట్టణ శాఖ

జగిత్యాల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):



ఎమ్మెల్యే క్వార్టర్స్ బి అర్ ఎస్ పార్టీ జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఉద్యమ నాయకులకు, తెలంగాణ రాష్ట్ర సాధకులు,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమైందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందని కొనియాడారు. కెసిఆర్ నిరాహార దీక్ష ఫలితంగానే, పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు. విద్య వైద్యం వ్యవసాయం ఇలా అనేక రంగాలలో దేశంలోనే అగ్రపథాన తెలంగాణ నిలిచిందని అన్నారు. దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ ఎదిగిందని, పట్టణాలు అభివృద్ధి సాదించాయన్నారు. కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో, ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, ఉపాధ్యక్షులు వొల్లెం మల్లేశం, దుమాల రాజకుమార్, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు, మున్సిపల్ చైర్మన్ గొలి శ్రీనివాస్, జెడ్పీటీసి సంగెం మహేష్, కౌన్సిలర్స్ బొడ్ల రాజు, చుక్క నవీన్, యూత్ అధ్యక్షులు, కార్యదర్శి, కత్తురోజు గిరి, శరత్ రావు,నాయకులు చేని నగేష్, బాలే శంకర్, వొద్ది రామ్మోహన్, బద్దం జగన్ మోహన్ రెడ్డి, జుంబర్తి శంకర్,శ్రీరామ్ బిక్షపతి పడిగెల గంగారెడ్డి, ఎల్ల రాజన్న, శేకర్, రవి శంకర్, మైనార్టీ నాయకులు గౌస్, అస్గర్ ఖాన్, అసిఫ్ ఖాన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

కొడిమ్యాల నవంబర్ 17 (ప్రజామంటలు):



చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండల కేంద్రంలో బీ.ఆర్.ఎస్. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం రోజున బీ.ఆర్.ఎస్. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర తొలిముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ జన్మదిన సందర్భంగా మండల కేంద్రము లోని శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయం లోవారి గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారాసపార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి స్వీట్ ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు పర్లపల్లి ప్రసాద్, తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు మేనేని రాజనర్సింగా రావు,ఎంపీటీసీ ల ఫోరం మండల అధ్యక్షులు ఊట్కూరి మల్లారెడ్డి, ఎంపీటీసీలు బసనవేణి మహేష్, సామల లక్ష్మణ్ ,కోఆప్షన్ సభ్యులు నసీరుద్దీన్, రైతు బంధు అధ్యక్షులు అంకం రాజేశం,సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ మొగిలిపాలెం రమేష్, పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, సింగిల్ విండో డైరెక్టర్ పర్లపల్లి ఆనందం, యూత్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మారెడ్డి, ఎస్.సి. సెల్ అధ్యక్షుడు నేరెళ్ళ మహేష్,సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండు రాజ్ కుమార్, నాయకులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, పర్లపల్లి ప్రభుదాస్, భాస్కర్,తిరుమలేష్, సరిపెల్లి రత్నాకర్, బైరి వెంకటి, కాయిత రాజు, కోలకాని సత్యం, దీకొండ చంద్రశేఖర్, లింగంపల్లి నరేంధర్, సుంకే నరేష్ పాల్గొన్నారు.

## జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సీఎం, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు పాలాభిషేకం

జగిత్యాల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):



జిల్లా కేంద్రంలో శనివారం సాయంత్రం 4 గంటలకు, జిల్లా బీసీ సంఘం ఆధ్వర్యంలో కులగణన ప్రవేశపెట్టిన శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లకు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజల వాస్తవ స్థితిగతులు, వివరాలను శాస్త్రీయంగా సేకరించేందుకు సామాజిక, ఆర్థిక కులగణన నిమిత్తం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడం చారిత్రాత్మకమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది రాష్ట్రంలోని బీసీ వర్గాలకు వరంగా మారుతుందని చెప్పారు. కులగణన తీర్మానంతో రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి ముందడుగు పడినట్లయిందని తెలిపారు. కులగణన లెక్కలు రాగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు 22 నుంచి 42 శాతానికి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షులు తిరుపురం రాంచందర్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాజాల రమేష్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి సంఘం పట్టణాధ్యక్షుడు రాపర్తి రవి, మరియు బి.సి నాయకులు చిలుక రాజలింగం, గుడిమల్ల శేఖర్, పోరండ్ల శివకుమార్, పొలాస శ్రీకాంత్, మంచాల సురేందర్, సాజిద్ అహ్మద్, తిరుపురం శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ధ్వజస్తంభ ఇత్తడి తొడుగుకు పూజ

కొడిమ్యాల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):



కొడిమ్యాల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ప్రతిష్టాపన సమయంలో ప్రతిష్టించిన నార వేప ధ్వజస్తంభమునకు ఇత్తడి తొడుగు ప్రతిష్టించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఉదయం 10.00 గం.లకు సహస్ర పుష్పాభిషేకం, 11.00 గం.లకు ఆలయ అష్టదిగ్బంధన పూజ, మధ్యాహ్నం 01.00 గం.లకు మహ అన్నప్రసాదం కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది. రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ వారు తయారుచేసిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం యొక్క అధికారిక వెబ్ సైట్ ని ఉ.వే.జగన్నాథం విష్ణువర్దనా చార్యులు చే ప్రారంభించటం జరిగింది. ఇట్టి ఇత్తడి తొడుగు , మహా అన్నప్రసాదం దాతగా చెన్న వాసు కుమార్ - సుప్రియ కూతురు అర్యలక్ష్మి, కుమారుడు అర్జున్ దేవ్, మాతృశ్రీ శారద ఉన్నారు. ఇట్టి పూజా కార్యక్రమాలు ఉ.వే. జగన్నాథం విష్ణువర్దనా చార్యులు,వారి శిష్య బృందం, ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిడం జరిగింది. ఇందులో దాతలు, నిర్మాణ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, మహా అన్న ప్రసాదంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

prajamantalau daily pages (18-02-24)_times of varha main (13-2).qxd 2/18/2024 1:37 AM Page 6



# గొల్లపెల్లి లో గంజాయిని తరలిస్తున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

- నిందితుల అరెస్టును చూపుతున్న డిఎస్పి రఘు చందర్
- రూ 2.65 లక్షల విలువైన గంజాయి లభ్యం
- 40 గ్రాముల చరస్ పట్టివేత
- పోలీసులను అభినందించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



గొల్లపల్లి ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):

గొల్లపెల్లి మండలం చిల్వకోడూరు చౌరస్తాలో జగిత్యాల - ధర్మారం ప్రధాన రహదారిపై పల్సర్ బైక్ పై గంజాయి ని అక్రమంగా తరలిస్తున్న ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకుని నిందితులను అరెస్టు చేయగా ఇద్దరు నిందితులు తప్పించుకు పారిపోయారు. ఈ సంఘటన జగిత్యాల జిల్లాలో తీవ్ర కలకలం రేపింది .పోలీసులకు పట్టుబడిన ఇద్దరు స్నేహితుల వద్ద రూపాయలు రూ 2.65 లక్షల విలువైన గంజాయితో పాటు 40 గ్రాముల చరాస్ లభ్యం కాగా, గంజాయిని తరలిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసే పోలీస్ స్టేషన్ కు తరలించారు శనివారం గొల్లపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ రఘు చందర్ , సీఐ రాం నరసింహారెడ్డి , ఎస్సై చిర్ర సతీష్ నిందితులను ప్రవేశపెట్టి కేసు వివరాలను వెల్లడించారు .ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ గంజాయిని పూర్తిగా నిర్మూలించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ఎస్పీ సన్ ప్రిత్ సింగ్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలో పోలీసులు గంజాయి తరలింపు వాడకంపై ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిఎస్పి రఘుచందర్ ఆధ్వర్యంలో ధర్మపురి సిఐ రాం నరసింహారెడ్డి ,ఎస్సై చిర్ర సతీష్ తో పాటు పోలీస్ సిబ్బందితో ప్రత్యేక టీం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా గొల్లపల్లి మండలం చిల్వకోడూరు చౌరస్తాలో ప్రత్యేక టీం వాహనాలు కమిటీలు నిర్వహిస్తున్న క్రమంలో జగిత్యాల రూరల్ మండలం బాలేపల్లి గ్రామానికి చెందిన మారంపల్లి లక్ష్మణ్ (20),గొల్లపెల్లి మండలం అబ్బాపుర్ గ్రామానికి చెందిన దొమ్మాటి కార్తీక్ (21)అనే ఇద్దరు యువకులు టీఎస్11ఈ ఎస్8312 అనే పల్సర్ బైక్ పై శుక్రవారం సాయంత్రం అనుమానాస్పదంగా కనిపించడంతో వారు వద్ద ఉన్న బ్యాగ్ లో పోలీసులు సోదాలు నిర్వహించారు. వారి వద్ద ఉన్న బ్యాంకులో 2.65 లక్షల విలువైన 13.24 కిలోల గంజాయి తో పాటు 40 గ్రాముల చరాస్ లభ్యమైంది. దీంతో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని వారిని విచారించగా గంజాయి సేవించడంతో పాటు గంజాయిని ఇతర ప్రాంతాల నుంచి తెచ్చి విక్రయిస్తున్నట్లు తెలిపారని డిఎస్పి పేర్కొన్నారు .ఇద్దరు నిందితులు గత రెండు సంవత్సరాలుగా గంజాయికి అలవాటు పడి దానికి బానిస అయ్యారు. గంజాయి కొనుగోలుకు డబ్బుల కొరత ఏర్పడడంతో దాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి తాగే మందం తాగడంతో పాటు మిగిలింది ఎవరికైనా అధిక ధరలకు విక్రయించి జల్సాలు చేసేలా ప్రణాళిక రూపొందించుకున్నారు .అనుకున్నదే తడవుగా తమ మిత్రుడైన పెగడపల్లి మండలానికి చెందిన అజయ్ ను సంప్రదించారు. అజయ్ ఒడిస్సా రాష్ట్రానికి చెందిన నూకరాజు అన్న వ్యక్తి గంజాయి తక్కువ ధరకు సరఫరా చేస్తాడని , అతడి వద్ద మనం కొనుగోలు చేసి ముగ్గురం కలిసి తాగేమందం మనం తాగి ఇతరులకు ఎక్కువ ధరకు అమ్ముకుంటే ఖర్చులు సైతం ఎళ్ళదిసుకోవచ్చని నిర్ణయించుకున్నారు .దీంతో ఈనెల 14 న ఇద్దరూ నిందితులు పల్సర్ బైక్ పై ఒడిస్సా రాష్ట్రం బయలుదేరి అక్కడ నూకరాజును కలుసుకున్నారు.నూకరాజు కు రూ 15 వేల నగదు తోపాటు నల్ల రంగుల సెల్ ఫోన్ ఇవ్వగా బదులుగా 13.24 కిలోల గంజాయితో పాటు 40 గ్రాముల చరాస్ ని ఇద్దరు యువకులకు అప్పగించాడు .ఈనెల 15న అక్కడి పడుకొని మర్నాడు తెల్లవారుజామున బ్యాగులో గంజాయి తో పాటు చరాస్ ను తీసుకుని పల్సర్ బైక్ పై స్వగ్రామాలకు బయలుదేరారు .ఈనెల 16న ఒడిస్సా రాష్ట్రం నుంచి బయలుదేరి యాదాద్రి భద్రాచలం జిల్లా మీదగా కరీంనగర్ చేరుకుని అక్కడ నుంచి గొల్లపల్లి మండలంలో ప్రవేశించిన క్రమంలో చిల్వకోడూరు చౌరస్తాలో వాహనాల తనిఖీలో భాగంగా వారి వద్ద ఉన్న బ్యాగును సోదా చేస్తుండగా గంజాయినీ అక్రమంగా తరలిస్తూ పట్టుబడినట్లు డిఎస్పి వెల్లడించారు .దీంతో నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద గంజాయి చరాస్ తో పాటు రెండు సెల్ ఫోన్లు ,పల్సర్ బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు .గంజాయి సరఫరా ముఠాగా ఏర్పడి గంజాయి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న ముఠా సభ్యుల్లో ఇద్దరైనా నూకరాజు, అజయ్ పరారీలో ఉండగా లక్ష్మణ్ కార్తిక్ లను అరెస్టు చేసినట్లు తెలిపారు. తప్పించుకు పారిపోయిన ఇద్దరు నిందుతుల కోసం గాలింపు చర్యలు చేసిన చేపట్టినట్లు వారిని అతి త్వరలో పట్టుకుంటామని డిఎస్పి తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి గంజాయి ముఠాను చేదించి, గంజాయి ముఠా గుట్టు రట్టు చేసిన డిఎస్పి రఘు చందర్ ను, ధర్మపురి సిఐ రాం నరసింహారెడ్డిని , ఎస్సై చిర్ర సతీష్ ను పోలీస్ కానిస్టేబుల్ వేణు, లక్ష్మణ్, ఎండి. హలీం, హొంగార్డు శ్రీనివాస్ లను జిల్లాఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ప్రత్యేకంగా అభినందించారు.

## ముగిసిన వారం రోజుల వర్క్ షాప్

కొడిమ్యాల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):



జే.ఎన్.టీ.యూ. యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఈ నెల 12 వ తారిఖున ప్రారంభమైన వారం రోజుల వర్క్ షాప్ "ఫైనైట్ ఎలిమెంట్ అనాలసిస్ యూజింగ్ ఆన్సిస్ వర్క్ బెంచ్ " శనివారంతో ముగిసినది. ఈ సందర్భంగా కళాశాల (పిన్సిపాల్ డా.వీ. కామాక్షి ప్రసాదు మాట్లాడుతూ.... విద్యార్థులు ఈ దశలోనే నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోనాలని ఇది వారి భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులు ఉన్నతికి దోహదపడుతుందని మరియు ఇంకా ఇటు వంటి వర్క్ షాప్లు ఎన్నో నిర్వహించాలని కోరి ఈ సందర్భంగా డిపార్ట్ మెంట్ ఫ్యాకల్టీనీ అభినందించారు. ఈ వర్క్ షాప్ కి మెకానికల్ విభాగాధిపతి మరియు కన్వీనర్ అయిన డా. కందుకూరి వసంత్ కుమార్ మాట్లాడుతూ.... ఈ వారం రోజుల వర్కషాప్ లో భాగంగా స్టాటిక్, స్ట్రక్చరల్ అనాలసిస్, రిజడ్ బాడీ డైనమిక్స్, ఇంప్లిమెంట్ డైనమిక్స్, మోడల్ అనాలసిన్, బర్లింగ్, ఆన్సిస్ స్పేస్ క్లెయిమ్ చేసిక్స్, డిజైన్ మరియు అనాలసిస్ ఏ విధంగా చేయాలో నేర్పించామన్నారు. ఈ సాఫ్టవేర్ తో తక్కువ ఖర్చుతో అధిక పని తీరు ఉండేలా ప్రజలకు ఉపయోగపడే వస్తువులను తయారు చేయవచ్చని అన్నారు. ప్రతి విద్యార్థి సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కష్టపడి చదవడంతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని విద్యార్థులను కోరారు. ఈ సందర్భంగా వక్కషాప్ కి సహకరించిన రిసోర్స్ పర్సన్ రాజ మహేంద్రు సిములేషన్ ఇంజనీర్, హైదరాబాద్ గారికి అభినందనలు తెలిపారు. కన్వీనర్ డా. సూరేష్ మాట్లాడుతూ.... ఈ టూల్ నేర్చుకోవడం వలన విద్యార్థుల నైపుణ్యం పెరిగి వారికి క్యాంపస్ ప్లేస్ మెంట్స్ మరియు భవిష్యత్తులో అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఈ వర్క్ షాప్ కి కో-ఆర్డినేటర్ గా బోషల్ల నర్సయ్య, స్టూడెంట్ కో-ఆర్డినేటర్లు అభిషేక్, వొజ్జల జ్యోతి, పంచిక స్వాతి, లింగాల సాగర్, వినిఖీ డిపార్ట్ మెంట్ విభాగాధిపతులు, పాల్గొన్నారు.

## శ్రీ పశుపతి నాద స్వామి దేవస్థానంలో 8వ వార్షికోత్సవ పూజలు

ఎల్కతుర్తి ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):



ఎల్కతుర్తి మండల వల్లభాపూర్ గ్రామంలో ఎనిమిదవ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు శ్రీ పశుపతి నాథ దేవస్థానం వల్లభాపురం శివాలయంలో ఎనిమిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం 6:00 గంటల నుండి గణపతి పూజ శ్రీ పశుపతినాథ స్వామి వారికి పంచామృత సహిత రుద్ర అభిషేకాలు సహస్ర బిల్వార్చన మంగళ హారతి కార్యక్రమాలు నిర్వహించామని ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భావనాఋషి రామారావు, రవీందర్రావు, సంపత్ రావు, అనంత రాములు, రమేష్, శ్రీనివాస్ రావు, లింగారావు, స్వామి, సుదర్శన్, నవీన్, కవిత, విజయ శ్రీ, సుశీల, వసంత, జ్యోతి, రేణుక, శ్రీదేవి, కమిటీ మెంబర్లు, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. తదనంతరం స్వామివారి తీర్ధ ప్రసాదాలు అందరికీ అందించామని తెలిపారు.

## అనారోగ్యంతో యువతి మృతి



మల్లాపూర్ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):

మల్లాపూర్ మండల్ రాఘవపేట గ్రామానికి చెందిన ఆలకుంట పూజ (తండ్రి నడిపి రాజం) 18 సంవత్సరాలు. గత కొన్ని రోజులుగా పూజ అనారోగ్య కారణాలతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి డబ్బులు లేకపోవడంతో ఆర్థిక స్తోమత సరిపోకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో శనివారం ఉదయం 11:00 గంటలకు ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరి వేసుకొని చనిపోయినది అని మృతురాలు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయనైనది ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

## రాష్ట్ర స్థాయి అబాకస్‌లో రైసింగ్ స్కూల్ విద్యార్థులు

కోరుట్ల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):



నిజామాబాదు పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో జరిగిన రాష్ట్ర స్థాయి అబాకస్ జోనల్ పోటీ పరీక్షలలో కోరుట్ల పట్టణానికి చెందిన రైసింగ్ హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు.రాష్ట్ర స్థాయికి సీనియర్ విభాగం లో చిట్యాల సరిన్, జూనియర్ విభాగం లో మంద గంగోత్రి ఎంపిక అయ్యారు. జిల్లా స్థాయిలో శ్రీహర్ష, అర్షణ ధనియాల్, షేజ అబ్దుల్ హాది ఎంపిక అయినట్లు వీరికి నిజామాబాదు డీఈవో దుర్గ ప్రసాద్ మెమెంటో, సర్టిఫికేట్స్ అందజేసినట్లు పాఠశాల కరస్పాండేట్ కూడేల్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా విజేతలను పాఠశాల డైరెక్టర్ లిఖిత, సహారాజ్ బేగం, మోహన్ అభినందించారు.

## ఎస్సై కిరణ్ కుమార్‌ని కలిసిన యస్.టీ.యూనియన్

మల్లాపూర్ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):



మల్లాపూర్ నూతన ఎస్సై కిరణ్ కుమార్ ని కలిసిన యస్.టీ. యూనియన్ కోరుట్ల నియోజక వర్గ అధ్యక్షులు జరుపుల రమేష్ నాయక్. మల్లాపూర్ మండలానికి కథలాపూర్ నుండి బదిలీ పై నూతనంగా వచ్చిన ఎస్సై కిరణ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. తర్వాత శాలువాతో చిరు సన్మానం చేయడం జరిగింది. బదిలీపై వచ్చిన సదర్భంగా మాట్లాడుతు శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉస్కెల గంగాధర్ తదితరులు పాల్గోన్నారు.

## పీఆర్బీయం కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు




కోరుట్ల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):

కోరుట్ల పట్టణంలోని పీఆర్బీయం కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అథితులుగా పాల్గొన్న ట్రస్మా అధ్యక్షులు చౌకి రమేష్, నాయకులు బండి మహాదేవ్,ఏం. ఎ. భారీ మాట్లాడుతూ కళాశాలను ఒక మంచి ఉద్దేశ్యం తో స్థాపించి అంచేలాంచెలుగా ఎదుగుతూ ఎంతో మంది విద్యార్థులను ఒక మంచి స్థానాలలో ఉంచిన ఘనత ఈ కళాశాలకు ఉందని ఇంటర్ మీడియట్ విద్య అనేది రాబోయే భవిష్యత్తుకు పునాది లాంటిదని ఈ రెండు సంవత్సరాల కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ మాట్లాడుతూ ఒక మంచి సంకల్పం అనేది ఉంటే భవిష్యత్ ప్రశ్నార్థకం కాదని ఇప్పుడు మీరు తీసుకునే మంచి నిర్ణయం మీ భవిష్యత్తు బంగారు బాట వేస్తుందని అందువల్ల విద్యార్థులు విద్య ను కష్టం తో కాకుండ ఇష్టం తో చదవాలని ఆవిధంగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించి కళాశాలకు మంచి పేరు తెస్తారని ఆశీస్తున్నాని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో గంగారెడ్డి, కొండబత్తిని కృష్ణప్రసాద్, పోతని నవీన్ కుమార్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద యువతి పెళ్ళికి జగిత్యాల భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి చేయూత

మేడిపెల్లి/ జగిత్యాల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):



మేడిపెల్లి గ్రామానికి చెందిన కొత్తూరి గంగాధర్ - సుజాత ల కూతురు "సుప్రియ" అనే పేద యువతి వివాహం నిశ్చయం అయ్యింది. కాని వారు ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేక పోవడం వలన వారి బంధువులు మరియు మేడిపల్లి సత్యసాయి సభ్యులు మన సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకురావడం జరిగింది. అలాగే వీలైన సహాయం అర్థించడం జరిగింది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో సంస్థ ద్వారా తక్షణమే స్పందించి భక్తుల ఆర్థిక సహకారంతో అమ్మాయి వివాహం నకు కావలసిన ముఖ్య వస్తువులైన దాదాపు 11,000 రూపాయల విలువ గల బంగారు మంగళ సూత్రం, వెండి మెట్టెలు, పెళ్లి చీర, మంగళ హారతి సెట్, కన్యాదాన తాంబూలం మరియు చెంబు, స్టీల్ బిందె, ప్లేట్లు, గ్లాసులు తదితర వస్తు సామాగ్రిని అందచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, కోటగిరి మహేందర్, సామ సునీల్ మరియు మహిళా సభ్యులు, అలాగే మేడిపల్లి గ్రామ ఉప సర్పంచ్ గోస్కి మధు మరియు ఇతర పెద్దలు పాల్గొన్నారు.

## బన్సీలాల్ పేటలో మాజీ సీఎం కేసీఆర్ బర్త్ డే వేడుకలు

సికింద్రాబాద్ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):




బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ సీఎం కే.చంద్రశేఖర్ రావు 70 వ జన్మదినోత్సవ వేడుకలను శనివారం సనత్ నగర్ నియోజకవర్గం బన్సీలాల్ పేట డివిజన్ లో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డివిజన్ పార్టీ ఆపీస్ లో ప్రెసిడెంట్ ఎల్.వెంకటేశన్ రాజు ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, కేకు కట్ చేశారు. మిఠాయిలను పంచిపెట్టి, జై కేసీఆర్...జై తెలంగాణ...అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ నాయకులు శ్రీనివాస్, ఎల్.సురేశ్, మల్లేశ్, శివకుమార్, వినోద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## జాతరలకు వెళ్ళేవారు... జర ఇల్లు జాగ్రత్త !

- అదను చూసుకొని మాటు వేసే దొంగలున్నారు
- పోలీసులకు సమాచారం ఇవ్వండి
- వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు



భీమదేవరపల్లి ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):

తెలంగాణ కుంభమేళా లాంటి మేడారం జాతరకు వెళ్లే భక్తులు, ప్రజలు ఇంటికి తాళం వేసి వెళ్లేటప్పుడు చుట్టుపక్కల వారికి గానీ, పోలీసులకు గాని సమాచారం అందించి వెళ్లాలని వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు. ఎందుకంటే దొంగలు ఇదే అదునుగా చూసుకొని దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రజలను అప్రమత్తంగా ఉంచేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శులు దండోరా టామ్ టామ్ వేయించాలని సూచించారు. సమ్మక్క సారలమ్మ జాతర సమయంలో గ్రామాలలో అపరిచిత వ్యక్తులు, కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు.

## కోరుట్ల మున్సిపల్ కమీషనర్‌కు ఆత్మీయ సన్మానం



కోరుట్ల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):

నూతనంగా కోరుట్ల మున్సిపల్ కమీషనర్ గా భాద్యతలు స్వీకరించిన బట్టు తిరుపతి ని మాజీ మున్సిపల్ కమీషనర్ కంచ కుమార స్వామి అభినందించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణ ప్రజలు స్నేహ పూర్వకంగా ఉంటారని పట్టణం లో సమస్య ల పరిష్కారానికి అందరి సహకారం తో కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో గంగి శెట్టి కృష్ణ, కటుకం రాజేష్, అల్లె ఆనంద్ మరియు శ్రీ గద్దె నరేందర్ లు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ సేవలు ఉపయోగించుకోవాలి



కోరుట్ల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):

తెలంగాణ ప్రభుత్వం గృహ జ్యోతి పథకం క్రింద ప్రతిష్టత్మాకంగా చేపట్టిన 200ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకొన్నవారు ఆన్ లైన్ చేసుకోవడానికి వీలుగా 26వ వార్డులో గల ఆరె కటిక సంఘ భవనం కోరుట్ల లో ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య తెలిపారు. ఈ అవకాశన్ని ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని కోరారు.

## రోడ్డు భద్రత నిబంధనలపై ప్రతిజ్ఞ

### రోడ్డు భద్రత పై అవగాహన మాసోత్సవాలు

సికింద్రాబాద్ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):

రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలల్లో భాగంగా చిలకలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అధికారుల ఆధ్వర్యంలో మెట్టుగూడ, చిలకలగూడ జంక్షన్ ల వద్ద శనివారం ప్రత్యేక అవేర్నెస్ ప్రోగ్రాం ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలను తూ.చ తప్పకుండా పాటిస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ఐ లు శ్రీధర్, కరుణాకర్, ఏఎస్ఐ అనిల్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఏప్రిల్ 7న తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్షలు

**జగిత్యాల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):**

2024-25 విద్యా సంవత్సరానికి మోడల్ స్కూల్స్ లో అడ్మిషన్ కోసం ఆన్లైన్ దరఖాస్తులకు చివరి (6) రోజులు గడువు కలదు. 2024-25 విద్యాసంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్స్ 6 వ తరగతికి 100 సీట్లు మరియు 6 నుండి 10 తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశం కోసం ఆన్లైన్లో దరఖాస్తులను సమర్పించడానికి (6) రోజులు అనగా తేది: 22.02.2024 వరకు గడువు కలదు.
తరగతులు: క్లాస్ 6 లో ఒక్కో పాఠశాలలో 100 సీట్లు ఖాళీగా ఉన్నాయి. 7 నుండి 10 వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లు, అడ్మిషన్ ఫీజు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి: సి రూ. 200, ఎస్సీ /ఎస్టీ/ బీసీ/ పిహెచ్సి అండ్ ఈ డబ్ల్యూ ఎస్., 125. మరిన్ని వివరాల కోసం మోడల్ స్కూల్స్ అధికారిక వెబ్సైట్ని సందర్శించండి: ఇట్టి విషయాన్ని జిల్లా విద్యాశాఖాధికారి, జగిత్యాల పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

## ములుకనూర్‌లో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు

### మంచి దార్శనికుడు, విజన్ వున్న నేత

### జడ్పీ చైర్మన్ డా. సుధీర్ కుమార్

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):**



తెలంగాణ ఉద్యమ నేత, తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ శుక్రవారం 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలను బి.ఆర్.ఎస్ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పి చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ మంచి విజన్ ఉన్న దార్శనికుడు అని అన్నారు. తెలంగాణను అన్ని రంగాలలో ముందుకు నడిపించిన గొప్ప నాయకుడని కొనియాడారు. కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి, జెడ్పిటిసి వంగ రవీందర్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, భీమదేవరపల్లి ఎంపీటీసీ రమాఆంజనేయులు, ములుకనూర్ పట్టణ అధ్యక్షులు శనిగరం సదానందం, కండే సంజీవ్, గద్ద సమ్మయ్య, మాడిశెట్టి కుమారస్వామి, ఎదులాపురం సంపత్, అంకుశావళి, గుడి కందుల రాజు, పున్ని, రజనాచారి, బిక్షపతి, సంపత్, మ్యాక లాజరస్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యకు ఘనసత్కారం

**పద్మా నగర్ ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):**




అరుదైన చిందు యక్షగానని అలుపెరగకుండా ఉపిరిపోస్తున్న గడ్డం సమ్మయ్య ను కేంద్రం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సందర్భంగా స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యకు ఘన సత్కారం చేసి జ్ఞాపికను, బహుమతులను, పారితోషకాన్ని అందించాము. పద్మశ్రీ అవార్డుతో తెలంగాణగాలో ఉన్న మాణిక్యాలను మరోసారి దేశానికి పరిచయం చేసినట్టు అయింది. ఈ సందర్భంగా గడ్డం సమ్మయ్య మాట్లాడుతూ.... స్కై ఫౌండేషన్ గురించి మా జనగామ జిలాల్లోనే విన్నాను, ఈ సంస్థ వారు చేస్తున్న సేవలు చాల మంచిగా ఉన్నాయని స్కై ఫౌండేషన్ కి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్, ఓ. పావని, సేవ సభ్యులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రతిష్ఠాయకమైన అవార్డులను ప్రవేశపెట్టి ప్రోత్సహిస్తే తెలంగాణలోని అట్టడుగున్న ఉన్న ఆణిముత్యాలను కూడా మహనీయులుగా మార్చడానికి అవకాశం ఉంటుందన్నారు.

## ముల్కనూర్ సమ్మక్క జాతర స్థలాన్ని పరిశీలించిన డీసీపీ

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):**



ముల్కనూర్ సమ్మక్క సారక్కల బ్రహ్మోత్సవాల స్థలాన్ని హనుమకొండ డిసిపి భారీ, కాజీపేట ఏసిపి తిరుమల్, పరిశీలించారు. ఈనెల 21 నుంచి 24 వరకు ముల్కనూర్, కొత్తకొండ జాతర సందర్భంగా పోలీసులు జాతర స్థలాన్ని పరిశీలించారు. జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షులు వీరస్వామి, ఆదరి రవీందర్, కొలుగూరి రాజు జాతర విషయాలను పోలీసులకు తెలియజేశారు. మినీ మేడారంగా పేరుగాంచిన, ముల్కనూర్ జాతరకు 45 ఏండ్ల చరిత్ర ఉందనీ అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో తల్లుల గద్దెల వద్ద జాతర పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ మాడుగుల వీరస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలకతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, పంచాయతి కార్యదర్శి పూర్ణచందర్, కాంగ్రెస్ నాయకులు జాతర కమిటీ సభ్యులు మాడుగుల గోపి, శ్రీరామోజు సమ్మయ్య, కొదురుపాక శ్రీనివాస్, కాసగొని లలిత వెంకన్న, కొత్తపల్లి సమ్మయ్య యాదవ్, దొంతరబోయిన రవి, రుద్రాక్ష సాంబమూర్తి, సుతారి రాజమౌళి, గుడికందుల సమ్మయ్య, పెంటపుర్తి వీరారెడ్డి, జక్కుల ప్రకాశం యాదవ్, గనబోయిన కొమురయ్య, మాచర్ల సదానందం గౌడ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులాల సమగ్ర కుల గణన హర్షనీయం

**గొల్లపల్లి ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):**



బీసీ కులాల సమగ్ర కుల గణన హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి భార్గవ్ అన్నారు తెలంగాణ శాసనసభలో బిసి కులగణన చేస్తామని తీర్మానం చేయడము సబ్బండా బీసీలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు దాదాపు 93 సంవత్సరాల తర్వాత బీసీ కులగణన చేయడము సాహెూ పేతనమైన నిర్ణయము 1931 లో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం బీసీ కులగలను చేసింది ఆ తర్వాత స్వాతంత్రము వచ్చిన 75 సంవత్సరాలు అవుతున్న మన స్వరాజ్య ప్రభుత్వలు బీసీ కుల గణన చేయకుండా జాప్యము చేసి బీసీలు రాజ్యాధికారము లోకి రాకుండా ఇన్ని సంవత్సరాలు అడ్డుకున్నారు మనలను అణిచి వేతకు గురిచేసి అమితానందము పొందినారు ఆఖరికి బీసీల పోరాటాలు ఉదృత మయే అవకాశాలు ఉన్నాయి బీసీలు దండు కదిలి మన ప్రభుత్వాలను ముంచుతారు దించుతారు అని పాలకులు ముందే గ్రహించి అన్నీ అగ్రకులాలు బీసీల ఈ బీసీ కుల గణనకు పునాది పడింది బీసీలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించిన మహానుభావులు ఎన్టీఆర్ మాత్రమే ఆయన హయాములోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో బీసీ రిజర్వేషన్లు కల్పించి బీసీలకు దేవుడైనాడు బీసీలు ఎన్టీఆర్ ను నేటికీ మరిచిపోరు మరువరు ఇది ఒక చరిత్ర అని చెప్పాలి బలహీనులను బలోపేతం చేయడము పాలితులను పాలకులుగా చేయాలి 27 రాష్ట్రాల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ను ఆదర్శంగా తీసుకొని అన్ని రాష్ట్రాలు ముఖ్యమంత్రులు బీసీ కులగనణ చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నాము బలహీన వర్గాలను బలోపే దానికి పాలితులను పాలకులను చేయడానికి బిసి కులగనన దోహదపడుతుంది కుల గణన చేయడం కాదు ఇప్పటివరకు రాజ్యాధికారము చేపట్టని కులాలను గుర్తించి వారికి ఎమ్మెల్యేలుగా రాజ్యసభ సభ్యులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించాలని కోరుతున్నాము ఇప్పటివరకు గ్రామపంచాయతీ సర్పంచులు కానీ కులాలకు కూడా వారిని రాష్ట్రస్థాయిలో వివిధ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించుటకు తీసుకొని రేవంత్ రెడ్డి కొందరి వారు కాదు సబ్బండా వర్గాల నేతగా కీర్తిగా గడించాలని కోరుతున్నాము. పదవులు శాశ్వతము కాదు రేవంత్ రెడ్డి ప్రజలకు ఎలాంటి సేవ చేసినారు ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నాడు అనేదే ముఖ్యము. చరిత్రలో నిలిచిపోవాలి. ఎన్టీఆర్ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల వారికి మహిళా హక్కులకు రిజర్వేషన్లు కల్పించి ఇప్పటికీ కీర్తించబడుతున్నారు అలాగే రేవంత్ రెడ్డి కీర్తి గడించాలని బీసీలుగా కోరుతున్నాము. బీసీ కులగణనను బీసీ సంక్షేమ సంఘం స్వాగతిస్తుంది ముఖ్యమంత్రి ధైర్య సాహసాలకు ధీరత్వానికి హర్షిస్తున్నాము. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరుగంటి భార్గవరామ్ బీసీ సంక్షేమ సంఘం గొల్లపల్లి మండల అధ్యక్షుడు బంగుడపు తిరుపతి, జిల్లా కార్యదర్శి కాళ్ళ రాజయ్య, కందుకూరి తిరుపతి, ఇలవేనీ గంగయ్య, నీలం హనుమాన్లు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క జగిత్యాల జిల్లా పొలాస గ్రామ బిడ్డ

### ఈ నెల 21 నుంచి 24 వరకు మేడారం సమ్మక్క సారలమ్మ జాతర

**జగిత్యాల ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):**








తెలంగాణ రాష్ట్రంలో పేరు గాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర ఈనెల ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు నిర్మావహించనున్నట్లు పూజారులు ప్రకటించారు. అడవి తల్లులను దర్శించుకుంటే చాలు. అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం.

### సమ్మక్క జగిత్యాల జిల్లా పొలాస వాసియే:

సమ్మక్క సారలమ్మ కు సంబంధించిన జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామస్తుల్లో వయోవృద్ధుల కథనం ఇలా ఉందని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది హరి ఆశోక్ కుమార్ తెలిపారు. ప్రస్తుత జగిత్యాల జిల్లా, జగిత్యాల రూరల్ మండలం లోని పోలాస అప్పటి పొలవాస ను 12వ శతాబ్దంలో గిరిజన దొర మేడరాజు పాలించాడు. (ఈ గ్రామంలో సమ్మక్క-సారలమ్మ ల గుడి ప్రాచీన కాలం నుంచి ఉంది)ఆ రాజు వేటకు వెళ్లినప్పుడు అక్కడ పులుల సంరక్షణలో దివ్యకాంతులతో ఉన్న పసి పాపను చూసి గ్రామానికి తీసుకు వచ్చి సమ్మక్క అని పేరు పెట్టారు.ఆ పసిపాప గ్రామంలో అడుగుపెట్టినప్పటి నుంచి అన్ని శుభాలే జరిగాయి.యుక్త వయసు వచ్చిన సమ్మక్కను మేడారం పాలించే పగిడిద్ద రాజు తో వివాహం జరిగింది.పగిడిద్ద రాజు మేడ రాజుకు మేనల్లుడు.పగిడిద్దరాజు -సమ్మక్కలకు సారలమ్మ ,నాగులమ్మ కూతుర్లు.జంపన్న కుమారుడు గోవింద రాజులతో సారలమ్మ కు పెళ్ళి చేశారు.మేడారం ప్రాంతం గోదావరి నదికి దగ్గరగా ఉంటుంది.ఈ ప్రాంతంలో ఉన్న సారవంతమైన భూములను ఆక్రమించేందుకు కాకతీయ రాజు రుద్రదేవుడు మేడారం పై దండెత్తారు.మాగ శుద్ధ పౌర్ణమి నాడు కాకతీయుల శక్తికి పగిడిద్ద రాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవింద రాజులు వీరమరణం పొందారు. శత్రువుల చేతికి చిక్కి చావడం ఇష్టం లేని జంపన్న అక్కడికి సమీపంలోని సంపెంగ వాగు లోకి దూకి మరణించాడు.అప్పటి నుంచి ఈ వాగుని జంపన్న వాగుగా పిలుస్తున్నారు. భర్త, కొడుకు, అల్లుడు, కూతురు ల మరణవార్త విన్న సమ్మక్క ఆందోళనకు లోను కాకుండా యుద్ధ భూమిలో వీరోచితంగా పోరాడింది. సమ్మక్క ధాటికి తట్టుకోలేక శత్రు వర్గంలో ఒకడు వెనుక నుంచి బల్లెంతో బలంగా పొడిచిండు.తన రక్తంతో తడిస్తే ఈ ప్రాంతమంతా కరువు కాటకాలతో నిండి పోతు0దనే ఉద్దేశ్యంతో తన గాయానికి కట్టుకట్టుకొని శత్రువులను హతమార్చుతూ మేడారం సమీపంలో ఉన్న చిలుకల గుట్ట వైపు పోతూ మార్గ మధ్యంలోనే అదృశ్యమైనది. గిరిజనులు సమ్మక్క కోసం అడవి అంతా గాలించగా నాగవృక్షం నీడలో ఉన్న పాము పుట్ట దగ్గర పసుపు కుంకుమల భరిణ కన్పించింది. గిరిజనులు ఈ భరిణను సమ్మక్క గా భావించి తమ కోసం ప్రాణాలు అర్పించిన వారిని స్మరించుకుంటూ జాతర చేసుకుంటున్నారు. మేడారం జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేస్తారు. ఆ తరువాత సమ్మక్క సారలమ్మ మహా జాతరలో పాల్గొని పూజలు చేస్తారని హరి ఆశోక్ కుమార్ వివరించారు. రెండేళ్లకోసారి నాలుగు రోజుల పాటు ఈ మహా జాతర కొనసాగుతుంది.

## తెలంగాణ అంబేద్కర్ సంఘంను బలోపేతం చేద్దాం

### దళిత సంఘాల నాయకుల పిలుపు

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 17 (ప్రజామంటలు):**

మండల కేంద్రంలోని ముల్కనూరు పట్టణంలో అంబేద్కర్ వాదులు, దళిత, ప్రజా సంఘాల నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. దళిత ప్రజానీకానికి రక్షణగా, హక్కుల కొరకు నిరంతరం పోరాటాలు చేసిన అంబేద్కర్ సంఘం గత కొంతకాలంగా స్తబ్దుగా ఉన్నట్లు తెలిపారు. సంఘానికి పునర్వైభవం తీసుకొచ్చి బలోపేతం చేయాలని ఆ సంఘ నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 25 న, ఆదివారం ముల్కనూర్ లో సమావేశం ఏర్పాటు చేసి నూతన మండల కమిటీని ఎన్నుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, రాష్ట్ర కార్యదర్శి తందూరి ఎల్లయ్య, బహుజన దళిత సీనియర్ నాయకులు దేగల సారయ్య, గజ్జల రమేష్, మాజీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి అశోక్, మాడుగుల అశోక్, బొల్లంపల్లి రాజు, తాళ్లపల్లి ఐలయ్య, అంబాల రాజ్ కుమార్, బొల్లి సుమన్ ముదిరాజ్, తాడూరి చిరంజీవి, గడిపే చంటి, పోగుల శ్రీకాంత్, చిట్కురి అనిల్ కుమార్, అంబాల భాస్కర్, గోపాల్, అంబాల బాబు తదితరులు పాల్గొన్నారు.

## యార్కర్లతో స్టంప్స్ ఎగరగొట్టాడు

మహ్మద్ సిరాజ్ ని అందరూ సాధారణ ఫాస్ట్ బౌలర్ గానే చూస్తారు. కానీ తనదైన రోజున మాత్రం తనకి తిరుగుండదు. అశ్విన్ లేకపోవడంతో నలుగురితో బౌలింగ్ ప్రారంభించిన టీమ్ ఇండియాకు సిరాజ్ ఊపిరిపోశాడు. బుల్లెట్ లాంటి యార్కర్లతో ఇంగ్లండ్ బ్యాటర్ల స్టంప్స్ ఎగరగొట్టాడు. దీంతో ఇంగ్లండ్ 20 పరుగుల వ్యవధిలోనే చివరి ఐదు వికెట్లు కోల్పోయి ఆలౌట్ అయ్యింది. ఇటీవల సౌతాఫ్రికాతో జరిగిన రెండో టెస్ట్ లో 6 వికెట్లతో చేసిన సంచలనం మళ్లీ రాజ్ కోట్ లో సిరాజ్ రిపీట్ చేశాడు. ఇంగ్లాండ్ పటిష్టమైన స్కోరుతో మూడోరోజు ఆటను ప్రారంభించింది. వారి తీరు చూస్తే కనీసం 500 పరుగులైన చేస్తారని అంతా అనుకున్నారు. కానీ వారి ఆలోచనలన్నీ మహ్మద్ సిరాజ్ తలకిందులు చేశాడు. రెండో టెస్ట్ లో బుమ్రా అద్భుత బౌలింగ్ తో ఆకట్టుకుంటే, మూడో టెస్ట్ లో ఆ పాత్రను మహ్మద్ సిరాజ్ తీసుకున్నాడు. అద్భుతమైన యార్కర్లు వేసి ఇంగ్లాండ్ ను మడతెట్టేసేడు. తను వేసిన బౌలింగ్ ని చూసి ఇంగ్లీషు బ్యాటర్ల మతి పోయింది.

## టీమ్ ఇండియా ఆధిక్యం 322




రాజ్ కోట్ లో జరుగుతున్న మూడో టెస్టులో టీమ్ ఇండియా తొలి రోజు ఆట ముగిసే సమయానికి రెండు వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. యశస్వి జైశ్వాల్ సూపర్ సెంచరీ చేసి రిటైర్డ్ హార్ట్ గా వెనుతిరిగాడు. తర్వాత గిల్ (65 నాటౌట్ )తో టీమ్ ఇండియా పటిష్ట స్థితికి చేరుకుంది. అయితే ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ ను 2 వికెట్ల నష్టానికి 207 పరుగులతో మూడో రోజు ఆటను మొదలు పెట్టి, సిరాజ్ ధాటికి 319 పరుగులకు ఆలౌట్ అయ్యింది. మొత్తానికి తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో చూసుకుంటే 322 రన్స్ తో టీమ్ ఇండియా పటిష్టంగా ఉంది. అయితే నాలుగోరోజు ఆట ఎలా ఉంటుందనే దానిపై టీమ్ ఇండియా విజయం ఆధారపడి ఉంది. కనీసం 400 నుంచి 450 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లాండ్ ముందు ఉంచాలని క్రీడా పండితులు విశ్లేషిస్తున్నారు. అంతకుముందు ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో ఓవర్‌నైట్ స్కోరు 207/2తో మూడో రోజు ఆట ప్రారంభించింది. మరో 112 పరుగులు మాత్రమే చేసి మిగిలిన 8 వికెట్లు కోల్పోయింది. మహ్మద్ సిరాజ్ నిప్పులు చెరిగే బంతులతో బెంబేలెత్తించాడు. దీంతో భారత్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 126 పరుగుల ఆధిక్యం లభించింది. కెప్టెన్ బెన్ స్టోక్స్ (41) మినహా ఎవరూ పెద్దగా స్కోరు చేయలేదు. రెండో రోజు సెంచరీ వీరుడు బెన్ డకెట్ 153 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఇంక అక్కడ నుంచి అందరూ క్యూ కట్టారు. టీమ్ ఇండియాలో సిరాజ్ 4, జడేజా 2, కులదీప్ 2, బుమ్రా 1, అశ్విన్ 1 వికెట్లు పడగొట్టారు. తర్వాత టీమ్ ఇండియా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించింది. ఓపెనర్ రోహిత్ శర్మ (19) త్వరగా అవుట్ అయ్యాడు. తర్వాత యశస్వి జైశ్వాల్ (104), గిల్ (65లి)తో కలిసి ఇండియాని పటిష్ట స్థితికి చేర్చారు. తను కెరీర్ లో మూడో సెంచరీ చేశాడు. ఇంగ్లాండ్ సిరీస్ లో వరుసగా రెండో సెంచరీ చేశాడు. ఈ మూడు సెంచరీలను కూడా అత్యంత వేగంగా చేసిన క్రికెటర్ గా రికార్డ్ స్రష్టించాడు. తను రిటైర్డ్ హార్ట్ అయ్యాక క్రీజులోకి వచ్చిన రజత్ పటిదార్ 10 బాల్స్ ఆడి డక్ అవుట్ అయ్యాడు. తర్వాత క్రీజులోకి కులదీప్ వచ్చి 3 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. ప్రస్తుతం గిల్, కులదీప్ ఉన్నారు. మూడో రోజు ఆట ముగిసేసరికి టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. ఇంగ్లండ్ కంటే 322 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. ఆస్ట్రేలియా బౌలర్లలో జో రూట్ , టామ్ హార్ట్ లీ చెరో వికెట్ తీసుకున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com